JANASAMAYAM FORTNIGHTLY
TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:1 సంచిక: 8 1-15 ఆగస్ట్ 2026 ఎడిటర్: వి. యాదమ్మ పేజీలు:52 వెల: 20/-




## ఉద్యమంలో రాహుల్

## విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా...!

# కేంద్రవిద్యాశాఖ చెదలు దులిపిన బొద్దింకలు


డాక్టర్ బండి విజయ్ కుమార్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
డాక్టర్ బండి విజయ్ కుమార్
రాష్ట్ర కో కన్వీనర్
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF)
యం.గోపాల్
జిల్లా కార్యదర్శి
కె.సుకుమార్
ఉపాధ్యక్షులు
గండిటి నర్సింములు
జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్
కె.ఉమామహేశ్వర్ రావు
సీనియర్ జర్నలిస్టు ఫోరం
పసుపుల శ్రీనివాస్
జాతీయ కమిటీ సభ్యులు
యం.డి. మోహిజ్ ఉద్దీన్
జాతీయ కమిటీ సభ్యులు
శ్రీనివాస్ గౌడ్
సిఇఓ,ఆర్‌కె న్యూస్
రమాకాంత్ రెడ్డి
ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు
పి.మహిపాల్ రెడ్డి
ఎలక్ట్రానిక్ మీడియా
రామ కృష్ణా రెడ్డి
డివిజన్ అధ్యక్షులు
రామకృష్ణ
జిల్లా నాయకులు
పి. పృథ్వీ కుమార్‌రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్, జనసమయం
వి.యాదమ్మ ఎడిటర్
జనసమయం
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్-మహబూబ్‌నగర్ జిల్లా.

TGTEL/26/A2074

# జన సమయం

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037

సంపుటి : 01 సంచిక : 08 1-15 అగస్టు 2026 పేజీలు : 52 వెల : 20/-

## లోపల పేజీలో....

| | |
|---|---|
| కోర్టు తీర్పును చూసి | 6 |
| మళ్లీ కరోనా | 8 |
| హరీష్ ఇంపాక్ట్ | 11 |
| ఈ20 అలజడి | 13 |
| వాయిదాలతో పోటీ | 17-18 |
| క్యూర్ లో ఇళ్ల నిర్మాణ | 23-24 |
| విధ్యార్థుల ఆందోళన | 26-28 |
| పీఠం కదిలింది | 29 |
| ప్రభుత్వ స్థలాలను | 35 |
| ఇక మార్కెట్లో కొత్త నోట్లు | 37 |
| రాజ్యాంగం | 40-43 |
| సాహిత్యం | 44 |
| ఆరోగ్యం | 46 |
| క్రీడలు | 48 |
| సినిమా | 49 |

Editor, Publisher & Owned By :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana-509380

Editor :
**V. YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal
Wanaparthy Dist.Telangana -509380
Cell : 9381205266
email : janasamayam@gmail.com

Printer : **VARDA YADAIAH**
Printed at : Mythri Art Printers,
Shop No. 10, Dcc Bank Complex,
Mahabubnagar,Telangana-509001.

Place of Publication **V.YADAMMA**
H.No. C154,Parvathapur Village,
Ghanapur Mandal, Wanaparthy Dist.
Telangana -509380
Cell : 9381205266

*Ads Manging Director*
Panditi Prudhvi Kumar Reddy
Cell : 8977022449

## సంపాదకీయం

# కాంగ్రెస్ పార్టీకి నీట్ బూస్ట్

జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. నీట్ పేపర్ లీకేజీ ఉదంతంపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు, ఢిల్లీలో జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ లోక్‌సభలో విపక్ష నేత (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ చేపట్టిన మెరుపు ధర్నా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలపై జరిగిన దాడులు ఆ పార్టీకి రాజకీయంగా సానుభూతిని తెచ్చిపెడుతున్నాయనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈ పరిణామాలు జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ పునరుజ్జీవ ప్రయత్నాలకు ఊతమిస్తాయా అన్న కోణంపైనా విస్తృత చర్చ జరుగుతోంది దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్. అయితే ఇదంతా గతం, ఇప్పుడు పరిస్థితి వేరు. గతం ఒక ఘన చరిత్ర అన్నట్లుగానే కొన్నాళ్లుగా కాంగ్రెస్ పరిస్థితి తయారైంది. అయితే ఇప్పుడు పరిస్థితులు కుదటపడుతున్న వాతావరణం కనిపిస్తోందని విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. 2014లో కేంద్రంలో అధికారం కోల్పోయి, ఆ తర్వాత వరుసగా జరిగిన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వైఫల్యంతో కాంగ్రెస్ పార్టీ కుదేలైంది. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో కనీస ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. అయితే గత పార్లమెంటు ఎన్నికల్లో 99 సీట్లతో ప్రతిపక్షంగా నిరూపించుకున్న కాంగ్రెస్ ఇప్పుడు అధికార ఎన్డీఏ, మరీ ముఖ్యంగా బీజేపీపై వెన్నుచూపని పోరాటం చేస్తుండటం హాట్ టాపిక్ అవుతోంది. లోక్ సభలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు సరికొత్త పంథాతో రాజకీయం చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. జాతీయ పార్టీగా ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ మిగిలిన విపక్షాలను కలుపుకుని పోవడంలో గతం కంటే మెరుగైన విధంగా పనిచేస్తోందని అంటున్నారు. కాకపోతే ఆయా పార్టీలు స్థానిక పరిస్థితులు, అంతర్గత కారణాలతో నిర్లిప్తంగా మారుతున్నా, ఆయా ప్రాంతీయ పార్టీల అగ్ర నాయకత్వానికి కాంగ్రెస్ అండగా నిలుస్తూ తనను తాను మలుచుకుంటున్న తీరు ఆకట్టుకుంటోందని అంటున్నారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడంలోనూ కాంగ్రెస్ దూకుడుగా వ్యవహరిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధాని మోదీ ఇంటి ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఇందుకు తాజా ఉదాహరణగా చూపుతున్నారు. వారసత్వంగా కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన రాహుల్.. ఆ పార్టీకి పునరుజ్జీవం తేవడానికి ఎంతో ప్రయత్నిస్తున్నారు. అయితే వరుసగా మూడు ఎన్నికల్లో ఆయన వైఫల్యం చెందినా నాయకుడిగా ఇప్పుడిప్పుడు తనను తాను నిరూపించుకుంటున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానంగా 2024 ఎన్నికల ముందు నుంచి రాహుల్ తీరులో మార్పు వచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారత్ జోడో యాత్ర ద్వారా పాదయాత్ర చేసి ప్రజలకు దగ్గరయ్యేలా ప్రయత్నాలు చేసిన రాహుల్ ఇప్పుడు దేశం ఏం కోరుకుంటుందన్న విషయమై అవగాహన పెంచుకున్నారని అంటున్నారు. దీంతో సమయానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీని చక్కదిద్దేలా చురుగ్గా అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు ప్రస్తుతం నీట్ పేపర్ లీక్ వ్యవహారం జాతీయస్థాయిలో కుదిపేస్తుండగా, ఈ విషయంలో కాంగ్రెస్ ఎంటర్ అయిన తీరుతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయిందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ విషయమై సుదీర్ఘ పోరాటం జరుగుతుండగా, గతనెల 20న నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ పరిస్థితిని ఒక్కసారిగా మార్చేసిందని అంటున్నారు. ఆ రోజు కేంద్ర బలగాలు విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ రాహుల్ గాంధీ చేసిన మెరుపు ధర్నా దేశవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది. అంతేకాకుండా 21న రాహుల్ తోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు కూడా కేంద్రంపై ఒత్తిడి చేసేలా ఆందోళనలు చేయడం, ఈ విషయంలో బీజేపీ కూడా ఒక అడుగు వెనక్కి తగ్గినట్లు సంకేతాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా మారిందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

V. yadamma

# సివిల్ సర్వెంట్లపై ఏసీబీ గురి

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ రాష్ట్రంలో ఇప్పటివరకు ఎన్నడూ లేని స్థాయిలో అక్రమార్కులైన అధికారులపై సమగ్ర దోపిడీ చిట్టా ను సిద్ధం చేసి విరుచుకుపడుతోంది. గత ప్రభుత్వాల హయాంలో లేదా సురక్షితమైన లొసుగులను వాడుకుని లంచాల ఆరోపణల నుంచి తప్పించుకున్నామని భావిస్తున్న అనేక శాఖల అధికారుల పాత ఫైళ్లను ఏసీబీ తిరిగి తోడుతోంది. ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, ఇంజనీరింగ్ , జీహెచ్ఎంసీ, ఆర్టీఏ, పోలీసు శాఖల్లో క్వాసి–జ్యుడీషియల్ , సివిల్ అధికారాలను అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు గడించిన ఉన్నతాధికారులను టార్గెట్ చేస్తూ పక్కా ఆధారాలతో దాడులకు రంగం సిద్ధం చేసుకుంది.సాధారణంగా రాష్ట్ర ఏసీబీకి ఐఏఎస్ , ఐపీఎస్ వంటి అఖిల భారత సర్వీసు అధికారులపై దాడులు చేసే అధికారం ఉందా? అనే సాంకేతిక సందేహం కలగడం సహజం. చట్టపరంగా, నిరోధక చట్టం సెక్షన్ 17ం ప్రకారం, ఐఏఎస్,ఐపీఎస్ అధికారులపై విచారణ లేదా దాడులు నిర్వహించాలంటే ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి సంపూర్ణ స్వేచ్ఛను ఇవ్వడంతో పాటు, ముఖ్య కార్యదర్శి స్థాయి నుండి అవసరమైన చట్టబద్ధ ఆమోదాలు ముందస్తుగానే లభిస్తుండటంతో ఏసీబీకి సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. దీనివల్ల ప్రాథమిక ఆధారాలు ఉన్న ఏ స్థాయి ఉన్నతాధికారి ఇంటిపైనైనా దాడి చేసేందుకు ఏసీబీకి సర్వహక్కులు లభించాయి. ఈ విడత ఏసీబీ వ్యూహం గతంలో కంటే చాలా భిన్నంగా, అత్యంత శాస్త్రీయంగా ఉంది. దాదాపు 65 మందికి పైగా ఉన్నతాధికారుల జాబితాను తయారు చేసిన ఏసీబీ, వారి ఆదాయానికి మించిన ఆస్తుల వివరాలను ఆరు నెలల పాటు నిఘా పెట్టి సేకరించింది. ఆస్తులను బినామీల పేరిట మార్చడం, రియల్ ఎస్టేట్ రంగాలు, విదేశీ ఖాతాల్లోకి మళ్లించడం వంటి సంక్లిష్టమైన నెట్‌వర్క్‌లను ఏసీబీ ఇంటెలిజెన్స్ ఛేదించింది. లంచం తీసుకుంటూ దొరికిపోయే "ట్రాప్" కేసులతో పాటు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులపైనే ప్రధానంగా దృష్టి సారించడం వల్ల బ్యూరోక్రసీలోని కీలక స్థానాల్లో ఉన్నవారు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ , ల్యాండ్ సర్వే విభాగాల్లోని క్వాసి–జ్యుడీషియల్ వివాదాలను పరిష్కరించే క్రమంలో అధికారులు వందల కోట్ల విలువైన వివాదాస్పద భూములను అక్రమంగా క్రమబద్ధీకరించిన ఆధారాలు ఏసీబీ చేతికి చిక్కాయి. పాత క్వాసి–జ్యుడీషియల్ ఆర్డర్లను, సివిల్ కాంట్రాక్టుల మంజూరు ఫైళ్లను తిరగదోడుతుండటంతో గతంలో కీలక పదవుల్లో పనిచేసి, ప్రస్తుతం లూప్‌లైన్ లేదా కీలక శాఖల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా ఈ ముప్పు పొంచి ఉంది. కేవలం క్షేత్రస్థాయి సిబ్బందిపైనే కాకుండా, అవినీతి మూలాలైన ఉన్నతాధికారుల వైపు ఏసీబీ దృష్టి మళ్లడం పరిపాలనా రేపుతోంది. అంతేకాకుండా, ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా నేతృత్వంలో ఈ వ్యవస్థలోనే అంతర్గత ప్రక్షాళ వేగంగా జరుగుతోంది. దాడుల సమాచారం ముందుగానే లీక్ కాకుండా ఉండేందుకు అత్యంత రహస్య బృందాలను రంగంలోకి దించడం, సోదాల సమయాన్ని డిజిటల్ సాక్ష్యాలుగా రికార్డు చేయడం వంటి సంస్కరణలు తెచ్చారు. గడిచిన కొద్ది నెలల్లోనే 190కి పైగా కేసులు నమోదు చేసి 14 ఏళ్ల రికార్డును తిరగరాయడం, ప్రభుత్వంలో రాజకీయ సంకల్పం స్పష్టంగా ఉందనడానికి నిదర్శనంగా మారుతోంది. ఈ క్రాక్‌డౌన్ కేవలం అక్రమార్కులను పట్టుకోవడానికే పరిమితం కాకుండా, రాష్ట్ర పౌర సేవల వ్యవస్థలో ఒక స్పష్టమైన హెచ్చరికను పంపడానికి ఉపయోగపడుతుంది.

# కోర్టు తీర్పును చూసి స్పందిస్తాం...

## అధికారి నియామకం ప్రభుత్వ విచక్షణాధికారమన్న రేవంత్ -



హైదరాబాద్‌లోని చెరువులు, నాలాల పునరుద్ధరణే ధ్యేయంగా తీసుకొచ్చిన హైడ్రా వ్యవస్థ, ఆ వ్యవస్థను నడుపుతున్న రంగనాథ్ నియామకంపై తెలంగాణ హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. భారీగా కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న హైడ్రా కమిషనర్ ను తక్షణం బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. మరో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచించింది. ఈ తీర్పుతో హైడ్రా గురించి బీఆర్ఎస్ నేతలు విరుచుకుపడ్డారు. అయితే ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాల విమర్శలపై అత్యంత ఘాటుగా స్పందించారు. ఒక అధికారిని ఎక్కడ నియమించాలి, ఏ బాధ్యతలు అప్పగించాలనేది పూర్తిగా ప్రభుత్వ విచక్షణాధికారం అని స్పష్టం చేసిన సీఎం.. హైడ్రా కమిషనర్‌ను తొలగించే ప్రసక్తే లేదని, ఈ అంశాన్ని న్యాయస్థానాల్లోనే చట్టబద్ధంగా ఎదుర్కొంటామని సంకేతాలు ఇచ్చారు. ఢిల్లీలో మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రధానంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును, అప్పటి అధికారుల వైఖరిని ఎండగట్టారు. గతంలో సీఎస్ సోమేష్ కుమార్‌పై ఏకంగా 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నప్పుడు ఈ మేధావులు, ప్రతిపక్షాలు ఎందుకు మాట్లాడలేదు అని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. చెరువులు, ప్రభుత్వ భూములను ఆక్రమించిన బడా బాబులే ఇప్పుడు వ్యవస్థలను, కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు నిష్పాక్షికంగా పనిచేస్తున్నప్పుడు వారి ధైర్యాన్ని దెబ్బతీసేలా రాజకీయ ప్రచారాలు చేయడం సరికాదని మండిపడ్డారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలనుతాము గౌరవిస్తామని, తీర్పు కాపీని సమగ్రంగా పరిశీలించిన తర్వాత తగిన న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వివరించారు. అవసరమైతే ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించడానికి కూడా వెనుకాడబోమని సూచనప్రాయంగా తెలిపారు. ప్రభుత్వానికి చెరువులు, నాలాలు కాపాడాలనే స్పష్టమైన సంకల్పం ఉందని, ఏ కొద్దిమంది స్వార్థ ప్రయోజనాల కోసమో హైడ్రా దూకుడును తగ్గించేది లేదని ఆయన పునరుద్ఘాటించారు.

రాజకీయంగా, సోషల్ మీడియాలో హాట్ టాపిక్

శాసనవ్యవస్థకు, న్యాయవ్యవస్థకు మధ్య ఉన్న అధికారాల పరిధిపై రేవంత్ రెడ్డి లేవనెత్తిన విచక్షణాధికారం అనే పాయింట్‌పై ఇప్పుడు ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. కోర్టు హెచ్చరికలు, ప్రతిపక్షాల విమర్శలు ఎన్ని వస్తున్నప్పటికీ హైడ్రా వెనక్కి తగ్గే సూచనలు కనిపించడం లేదు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో అధికారులు మరింత ఉత్సాహంతో పని చేసే అవకాశం కనిపిస్తోంది. ఆక్రమణదారులకు చట్టబద్ధంగా నోటీసులు ఇస్తూనే, రాబోయే రోజుల్లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను మరింత పారదర్శకంగా ముందుకు తీసుకెళ్తామని ప్రభుత్వం సంకేతాలు ఇచ్చింది. హైడ్రా కమిషనర్ ను తొలగించే అవకాశంలేదని రేవంత్ సంకేతాలివ్వడమే దీనికి కారణం.

# శారీరక దృఢత్వం పోలీసింగ్‌కు పునాది
# ప్రజాసేవలో ఉత్తమ ఫలితాలకు క్రమశిక్షణ తప్పనిసరి

వారాంతపు కవాతుకు హాజరైన జిల్లా ఎస్పీ డి.జానకి,




మహబూబ్ నగర్,జనసమయం ;జిల్లా పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ శారీరకంగా దృఢంగా, మానసికంగా అప్రమత్తంగా ఉండి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ జానకి, సూచించారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో నిర్వహించిన వారాంతపు కవాతుకు జిల్లా ఎస్పీ హాజరై పరేడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కవాతులో పాల్గొన్న అధికారులు, పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, వాటిని సమర్థవంతంగా నిర్వర్తించేందుకు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, అప్రమత్తత అత్యంత అవసరమని ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రతిరోజూ వ్యాయామం, పరేడ్, ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో క్రమం తప్పకుండా పాల్గొని తమ శారీరక సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ప్రజలకు మెరుగైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించాలంటే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో సమయపాలన, అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణను పాటిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి పోలీసు సిబ్బంది తమ సేవల ద్వారా శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, రూరల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుడు..మాజీ ఎమ్మెల్యే  పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి

హైదరాబాద్,జనసమయం;నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిపెట్టారు. మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. విషయం తెలియగానే అభిమానులు, కార్యకర్తలు, బంధువులు, శ్రేయోభిలాషులలో తీవ్ర విషాదం నెలకొంది. మరోవైపు నర్సంపేటలో నియోజకవర్గంలో తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి. ఆయన భౌతికకాయాన్ని చూసి కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు.



# మళ్లీ కరోనా కలకలం..

## పది రోజుల్లోనే 32 మందికి కరోనా పాజిటివ్




దేశంలో కరోనా వైరస్ మహమ్మారి మళ్లీ మెల్లమెల్లగా తన ఉనికిని చాటుకుంటూ ప్రజల్లో గుబులు రేపుతోంది. గత కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న కర్ణాటకలోనూ కోవిడ్ కేసులు క్రమంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా కన్నడనాట గతనెల మొదటి పది రోజుల్లోనే ఊహించని విధంగా 32 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడం వైరస్ విస్తరణ తీవ్రతను సూచిస్తోంది. జూన్ 14న కూడా అక్కడ కేసులు నమోదైనట్లు రికార్డులు చెబుతున్నాయి. దీంతో అటు ప్రభుత్వాలు, ఇటు ఆరోగ్యశాఖ అధికారులు వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తగిన చర్యలపై దృష్టి సారించారు.కర్ణాటక ఆరోగ్యశాఖ వెల్లడించిన అధికారిక గణాంకాల ప్రకారం.. గత నెల 10వ తేదీ వరకు 193 మంది అనుమానిత రోగులకు కోవిడ్ పరీక్షలు నిర్వహించగా, వారిలో 32 మందికి పాజిటివ్ అని తేలింది. అయితే ఈ వేరియంట్ అంత తీవ్రమైనది కాదని కర్ణాటక ఆరోగ్యశాఖ కమిషనర్ స్పష్టం చేయడం కొంత ఉపశమనం కలిగించే అంశం. సాధారణంగా ఆస్పత్రుల్లో ఇతర ఆపరేషన్లకు ముందు రోగులకు ముందస్తు జాగ్రత్తగా కోవిడ్ పరీక్షలు చేస్తుండగా ఈ 32 కేసులు వెలుగుచూశాయని, బాధితుల్లో పెద్దగా కోవిడ్ లక్షణాలేమీ లేవని ఆయన వివరించారు. ప్రస్తుతానికి పరిస్థితి అదుపులోనే ఉందని, ఆరోగ్యశాఖ ప్రతిరోజూ దీనిపై సమీక్ష నిర్వహిస్తోందని తెలిపారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోనూ కరోనా వైరస్ వరుసగా బయటపడుతుండటం కలకలం రేపుతోంది. ముఖ్యంగా కడప జిల్లాలో సంభవించిన కోవిడ్ మరణాల వార్తలు పొరుగు రాష్ట్రాలను సైతం ఉలిక్కిపడేలా చేశాయి. ఈ మరణాల గురించిన పూర్తి సమాచారాన్ని, అక్కడి గ్రౌండ్ రిపోర్టులను కర్ణాటక ప్రభుత్వం సైతం ఏపీ అధికారుల నుంచి సేకరించి అప్రమత్తమైంది. ఏపీలోని పలు జిల్లాల్లోనూ కోవిడ్ అనుమానిత లక్షణాలతో ఆస్పత్రులకు వచ్చేవారి సంఖ్య స్వల్పంగా పెరుగుతుండటంతో, వైద్య ఆరోగ్యశాఖ పరీక్షల తీవ్రతను పెంచింది. కేవలం దక్షిణాది రాష్ట్రాలకే పరిమితం కాకుండా పలు ఇతర రాష్ట్రాల్లోనూ కోవిడ్ కేసులు నిశ్శబ్దంగా విస్తరిస్తున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులు, వైరస్ రూపాంతరం చెందడం వంటి కారణాల వల్ల ఇన్ఫెక్షన్ల రేటు పెరుగుతోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, గతంలో లాగా తీవ్రమైన ఆక్సిజన్ కొరత లేదా భారీ స్థాయిలో ఆస్పత్రుల్లో చేరాల్సిన అవసరం

రాకపోయినప్పటికీ, వృద్ధులు , ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.ప్రస్తుతానికైతే వైరస్ సోకిన వారిలో తీవ్ర లక్షణాలు లేనందున ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని కర్ణాటక ఆరోగ్యశాఖ భరోసా ఇచ్చింది. అయినప్పటికీ, ప్రజలు స్వచ్ఛందంగా మాస్కులు ధరించడం, శానిటైజర్ వాడటం వంటి ప్రాథమిక కోవిడ్ నిబంధనలు పాటించడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు. ఏ చిన్న అనుమానిత లక్షణాలు ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరీక్షలు చేయించుకోవాలని, అప్పుడే వైరస్ వ్యాప్తిని ప్రాథమిక దశలోనే తెంచడం సాధ్యమవుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# సీతారామ ప్రాజెక్టును గాలికొదిలేశారు..!



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎప్పుడూ సరిగా ఆదరించడం లేదనే కక్షతోనే... ఆ జిల్లాకు అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టుతో పాటు పలు నీటి పారుదల ప్రాజెక్టులను గత పాలకులు గాలికి వదిలేశారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి గత నెల ఆయన ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు.గత ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేయలేదనే కోపంతో... గిరిజనులు అధికంగా ఉండే కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు లైఫ్ లైన్ లాంటి సీతారామ ప్రాజెక్ట్‌కు గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని పొంగులేటి ఆరోపించారు. ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన బీఆర్ఎస్ పెద్దలు కడుపులో విషం పెట్టుకుని, అబద్ధాలు ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో ప్రజల కష్టాలను గుర్తించని నాటి నాయకులు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చూసి జ్ఞానం తెచ్చుకోవాలని హితవు పలికారు.”గత ప్రభుత్వం కట్టిందని మేము ఏ ప్రాజెక్ట్‌ను వదిలేయం. ఎటువంటి భేషజాలకు, పట్టుదలకు పోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. సీతారామతో పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూడా పునరుద్ధరించే తపనతో పనిచేస్తున్నాం” అని మంత్రి స్పష్టం చేశారు. దివంగత రాజశేఖర రెడ్డి హయాంలో ప్రాజెక్ట్‌లకు మహర్దశ పట్టినట్లే, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దశలవారీగా నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.గత పాలకులు ఉన్న నిధులన్నీ కొల్లగొట్టినా... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తూ ఒకవైపు సంక్షేమ పథకాలను, మరోవైపు ప్రాజెక్టులను నడిపిస్తోందని పొంగులేటి వివరించారు. గతంలో ఈ సీతారామ ప్రాజెక్ట్‌కు కేవలం రూ. 115 కోట్లు మాత్రమే ఖర్చు చేసి వదిలేశారని... కానీ ఇప్పుడు తమ ప్రభుత్వం నిధులిచ్చి, 1,480 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి ఖమ్మం, వైరా, సత్తుపల్లి తదితర ప్రాంతాల తాగునీటి అవసరాలను తీరుస్తోందని చెప్పారు. దీని ద్వారా ప్రస్తుతం 1.25 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తూ కరవు నుంచి రైతులను కాపాడుతున్నామని, అవసరమైతే అదనంగా కూడా నీటిని విడుదల చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం గట్టిగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

# అవినీతి అనకొండే...

హైదరాబాద్‌లో ట్రాన్స్‌కో డీఈ ముత్యం వెంకటరమణపై ఏసీబీ దాడులు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులను భారీగా గుర్తించింది. 9 ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో కిలోల కొద్దీ బంగారం.. భారీగా డబ్బు, విలువైన ఆస్తులు, కార్లు, కమర్షియల్ భవనాలు, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలు బయటపడ్డాయి. గతంలో లంచం కేసులోనూ అరెస్టైన వెంకటరమణను ఈసారి అక్రమాస్తుల కేసులో అరెస్ట్ చేశారు. ఈ సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా ఏసీబీ అధికారులు మరింత లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు. తెలంగాణలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. దీంతో లంచాలు తీసుకుని అక్రమాస్తులు కూడబెట్టిన అధికారులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ట్రాన్స్‌కో డిప్యూటీ ఇంజనీర్ (డీఈ) ముత్యం వెంకటరమణ.. ఏసీబీ అధికారులకు చిక్కారు. భారీగా అక్రమాస్తులు గుర్తించడంతో.. ఆయనను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. దాదాపు 12 గంటల పాటు సాగిన ఈ తనిఖీల్లో భారీ ఎత్తున అక్రమాస్తులు వెలుగులోకి రావడంతో వెంకటరమణను అధికారులు అరెస్ట్ చేశారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ముత్యం వెంకటరమణ ఆదాయానికి మించి రూ. 27.65 కోట్ల విలువైన ఆస్తులు కూడబెట్టినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ విలువ లెక్కించగా.. బహిరంగ మార్కెట్‌లో ఆస్తుల విలువ రూ. వందల కోట్లలో ఉండే అవకాశముందని ఏసీబీ అధికారులు




భావిస్తున్నారు. ఈ ఏసీబీ అధికారుల సోదాల్లో 2 కిలోలకు పైగా బంగారు ఆభరణాలతోపాటు.. రూ. 52 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు.. వజ్రాభరణాలు, విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, విదేశీ మద్యం సీసాలు సీజ్ చేశారు. కియా, మహీంద్రా, బలెనో కంపెనీలకు చెందిన 3 కార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి ప్రాంతాల్లో నివాస ఫ్లాట్లు, కమర్షియల్ భవనాలు, గుట్టల బేగంపేట్‌లో జీ+5 భవనం, మూసాపేట్‌లో రూ. 20 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న 10 అపార్ట్‌మెంట్లతో పాటు ముత్యం వెంకటరమణ భార్య స్వప్న పేరుతో నిర్మాణ రంగంలో భారీ పెట్టుబడులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ప్రస్తుతం రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (రెడ్కో)లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ముత్యం వెంకటరమణ.. గతంలో కూడా 2019లో లంచం కేసులో ఏసీబీకి చిక్కిన విషయం వెలుగులోకి వచ్చింది. అప్పటి నుంచి ఆయనపై నిఘా కొనసాగించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న పత్రాలు, బ్యాంకు ట్రాన్సాక్షన్లు, స్థిరాస్తుల రికార్డులను పరిశీలిస్తూ.. ముత్యం వెంకటరమణ అక్రమాస్తుల కేసులో మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# హరీష్ ఇంపాక్ట్ ...పాదయాత్రలో తగ్గని క్రేజ్



తెలంగాణ రాజకీయాల్లో ట్రబుల్ షూటర్ గా, గ్రౌండ్ లెవల్ మాస్ లీడర్‌గా చెరగని ముద్ర వేసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు వైఖరి ఇప్పుడు గులాబీ శ్రేణుల్లోనే కాకుండా, ప్రత్యర్థి వర్గాల్లోనూ తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. సిద్దిపేట జిల్లా మండల స్థాయిలో హరీష్ రావు చేపట్టిన 15 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రకు రైతులు, ప్రజల నుంచి ఊహించని స్థాయిలో అపూర్వ స్పందన లభించింది. కాళేశ్వరం పంపులను వెంటనే ప్రారంభించి, గొదావరి జలాలతో రంగనాయక సాగర్‌ను నింపాలని డిమాండ్ చేస్తూ ఆయన నిర్వహించిన ఈ యాత్ర.. కేవలం ఒక మండల స్థాయి నిరసనలా కాకుండా, ఒక రాష్ట్ర స్థాయి ప్రజా ఉద్యమాన్ని తలపించేలా జనసందోహాన్ని ఆకర్షించింది.కేవలం ఒక మండల స్థాయిలోనే హరీష్ పిలుపునకు ఈ స్థాయిలో జనం తరలివస్తే.. ఒకవేళ ఇదే పాదయాత్రను ఆయన నియోజకవర్గ స్థాయికో లేక రాష్ట్ర స్థాయికో విస్తరిస్తే ఉండే మాస్ ఇంపాక్ట్ ఎలా ఉంటుందనే చర్చ పొలిటికల్ సర్కిళ్లలో గట్టిగా నడుస్తోంది. సోషల్ మీడియా బిల్డప్‌లు, పెయిడ్ ప్రచారాల కంటే క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉండే లైవ్ కనెక్టివిటీయే నాయకుడి అసలైన బలం అని హరీష్ రావు మరొకసారి నిరూపించారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత చాలామంది కీలక నేతలు వ్యూహాత్మక మౌనం దాల్చినా , సోషల్ మీడియా వేదికలకే పరిమితమైనా.. హరీష్ రావు మాత్రం రోడ్డెక్కి రైతు సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై క్షేత్రస్థాయి పోరాటానికే ప్రాధాన్యత ఇస్తున్నారుఅయితే, హరీష్ రావు ఏం చేసినా సరే ఆయన చుట్టూ రకరకాల రాజకీయ ఊహాగానాలు, అంతర్గత సమీకరణల ప్రచారాలు ముసురుకోవడం పరిపాటిగా మారింది. ప్రజాక్షేత్రంలో ఆయన చురుగ్గా ఉంటూ భారీగా జనాన్ని సమీకరిస్తే.. పార్టీతో సంబంధం లేకుండా సొంత ఇమేజ్, పర్సనల్ బ్రాండ్ పెంచుకోవడానికి యత్నిస్తున్నారు అని సొంత పార్టీలోని కొందరు వ్యతిరేక వర్గీయులు ముద్రవేసే యత్నం చేస్తారు. అదే సమయానికి ఆయన కొద్దిరోజులు సైలెంట్‌గా ఉంటే.. పార్టీ నాయకత్వంపై అలిగారు, విముఖతతో ఉన్నారు అంటూ ప్రత్యర్థులు ప్రచారం మొదలుపెడతారు. ఈ రెండింటి మధ్య హరీష్ రావు సమన్వయం పాటిస్తూ,

తన పని తాను చేసుకుపోతుండటం ఆయన పరిణతికి నిదర్శనంహరీష్ రావు అంతర్గత వ్యూహాలు ఎప్పుడూ అంత సులభంగా బోధపడవు. ఒకవేళ హరీష్ రావు ఆలోచన ధోరణిలో చిన్నపాటి మార్పు వచ్చినా లేదా ఆయన వేరే రాజకీయ ఆలోచనల్లో ఉన్నారనే అనుమానం బీఆర్ఎస్ హైకమాండ్‌కు వస్తే.. అది కేవలం ఆ పార్టీలోనే కాక మొత్తం తెలంగాణ రాజకీయ యవనికపైనే ఒక భారీ పొలిటికల్ పెను భూకంపం సృష్టిస్తుందనడంలో సందేహం లేదు. గులాబీ దళంలో అత్యంత కేడర్ బేస్, మాస్ అప్పీల్ ఉన్న నేత కావడంతో.. ఆయన ప్రతి కదలికపై ప్రగతి భవన్ నుంచి ఫామ్‌హౌస్ వరకు, గజ్వేల్ నుంచి సిద్దిపేట వరకు నిరంతరం నిఘా మరియు చర్చ నడుస్తూనే ఉంటాయి. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతుల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తిని, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను ఆయుధంగా మలుచుకోవడంలో హరీష్ రావు సక్సెస్ అవుతున్నారు. పార్టీ పదవుల హోదా కంటే, ప్రజల్లో తనకున్న అసలైన గ్రౌండ్ పవర్ ఏంటో నిరూపించుకోవడానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారు. సిద్దిపేట పాదయాత్ర ద్వారా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికే కాదు, సొంత పార్టీలోని తన వ్యతిరేకులకు కూడా స్పష్టమైన సంకేతాలు పంపారని భావించవచ్చు. మాస్ లీడర్‌షిప్‌కు ప్రత్యామ్నాయం లేదని చాటిచెబుతున్నారు. వూహాగానాలు, రాజకీయ విమర్శలను ఏమాత్రం పట్టించుకోకుండా హరీష్ రావు తన సొంత శైలిలోనే రైతు పోరాట బాట పట్టారు. రాబోయే రోజుల్లో ఈ పాదయాత్రలను ఇతర నియోజకవర్గాలకు విస్తరిస్తే, అది బీఆర్ఎస్ పార్టీకి ప్రధాన పునరుత్తేజంగా మారే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రజాదరణను పార్టీ నాయకత్వం ఎలా స్వీకరిస్తుంది, హరీష్‌ను ఏ రకంగా ముందుకు నడిపిస్తుంది అనేదానిపైనే బీఆర్ఎస్ భవిష్యత్ రాజకీయ వ్యూహాలు , తెలంగాణ రాజకీయ సమీకరణలు ఆధారపడి ఉన్నాయి.

# మేకిన్ ఇండియా అన్నారు..
# లీక్ ఇన్ ఇండియా అయ్యింది




నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో యువత కదం తొక్కుతున్నారు. ఢిల్లీలో యువత అద్భుతమైన పోరాటం చేస్తున్నారు. 25 రోజులుగా పార్టీలకు అతీతంగా విద్యార్థులు పోరాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెడెంట్ కేటీఆర్ కొనియాడారు. ధర్నా చౌక్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలబడాలి. ఢిల్లీలో ఇటీవల ఘటనలు చూస్తే నా కళ్లలో నీళ్లు వచ్చాయి. విద్యార్థులు మంత్రి పదవి అడగలేదు.. న్యాయం చేయాలని మాత్రమే కోరుతున్నారు. మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితో పెట్టుకున్నారని అన్నారు.ప్రధాని మోదీ కొరివితో తల గోక్కుంటున్నారు. ఈ జనరేషన్ చావుకు భయపడే రకం కాదు. యువతకు పొట్టు పొట్టు ఆకలి ఉంది.. మోదీ ప్రభుత్వాన్ని కూలగొడతారు. మేకిన్ ఇండియా అన్నారు.. లీక్ ఇన్ ఇండియా అయ్యింది. విద్యార్థులు న్యాయం అడిగితే పోలీసులు దౌర్జన్యానికి దిగారని అన్నారు.

# వాహనదారుల్లో 'ఈ20' అలజడి..!




నీట్ పరీక్షల వివాదం తర్వాత, ఇప్పుడు దేశంలో తదుపరి జెన్ జీ, మధ్యతరగతి ప్రజాగ్రహానికి కేంద్రంగా ఇ20 పెట్రోల్ ఇంధన విధానం మారబోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. సాధారణ వాహనదారులు, ముఖ్యంగా డెలివరీ బాయ్స్, ఉద్యోగులు, ద్విచక్ర వాహనదారులు రోజువారీ మైలేజ్ తగ్గిపోవడం, ఇంజిన్ పార్ట్‌లు త్వరగా పాడైపోవడం, నిరంతర రిపేర్ల వల్ల ఖర్చులు పెరగడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ ఆగ్రహం నెమ్మదిగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపైకి, ముఖ్యంగా రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వైపునకు మళ్లుతోంది. ఈ వివాదంలో గడ్కరీ సొంత ప్రయోజనాలు, ఆయన కుటుంబ లాభాలు దాగి ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో డిజిటల్ , ఏఐ డీప్‌ఫేక్ వీడియోలతో కూడిన ప్రచారం ఊపందుకుంది. అయితే, దీనిపై నితిన్ గడ్కరీ బాంబె హైకోర్టును ఆశ్రయించారు. ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్ అనేది కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని విధానమని, రోడ్డు రవాణా శాఖ మంత్రిగా తనకు అందులో ఎలాంటి వ్యక్తిగత లేదా విధానపరమైన స్వార్థ ప్రయోజనాలు లేవని గడ్కరీ కోర్టులో స్పష్టం చేశారు. తన ప్రతిష్టకు భంగం కలిగించే దుష్ప్రచారాన్ని, డీప్‌ఫేక్ కంటెంట్‌ను తొలగించేలా మెటా, ఎక్స్, గూగుల్ సంస్థలపై సివిల్ దావా వేసేందుకు హైకోర్టు అనుమతి కూడా లభించింది. ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా ఇ20 వల్ల ఇంజిన్లకు ప్రమాదం లేదని, మైలేజ్‌లో కోత కేవలం 3 నుండి 5 శాతమేనని సర్దించుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయి అనుభవాలు భిన్నంగా ఉన్నాయన్నది వినియోగదారుల వాదన. ప్రత్యేకించి 2023 కంటే ముందు తయారైన లేదా ఇ20-కాంపాటిబిలిటీ లేని వాహనాలలో ఫ్యూయల్ లైన్లు, కార్బొరేటర్లు, రబ్బర్ సీల్స్ త్వరగా పాడవుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు బంకుల్లో సాధారణ పెట్రోల్ ఇ10 లేదా ప్యూర్ పెట్రోల్ ప్రత్యామ్నాయంగా లభించకపోవడం లేదా ఎక్కువ ధరకు అందుబాటులో ఉండటం మధ్యతరగతి జేబులపై అదనపు భారాన్ని మోపుతోంది. మహారాష్ట్ర రాజకీయ పరిణామాలు, మంత్రుల రాజీనామాల వార్తల వల్ల ఈ వివాదం కొంతకాలం పక్కదారి పట్టినట్లు అనిపించినా, స్థానికంగా నిరసన జ్వాలలు చల్లారలేదు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రారంభమైన ఆందోళనలతో పాటు, పార్లమెంట్ ముట్టడికి రవాణా సంఘాలు పిలుపునిచ్చాయి. రోజువారీ వాహనాలపై ఆధారపడే యువత, ఉద్యోగులతో కూడిన జెన్ జీ నెట్‌వర్క్ సామాజిక మాధ్యమాల్లో దీనిపై పెద్ద ఎత్తున డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. నీట్ వివాదంలో మాదిరిగానే యువత వీధుల్లోకి వస్తే, అది కేంద్రానికి కోలుకోలేని దెబ్బగా మారే ప్రమాదం ఉంది. గతంలో కీలక సమస్యలు ఎదురైనప్పుడు మంత్రులపై రాజీనామా ఒత్తిడి పెరిగినట్లే, ఈ ఇంధన వివాదంలోనూ ప్రతిపక్షాలు, ఉద్యమకారులు గడ్కరీ టార్గెట్‌గా వ్యూహాలు రచిస్తున్నారు. . క్షేత్రస్థాయి అసంతృప్తికి తగిన పరిష్కారం చూపకపోతే, ఇది గడ్కరీకి మరియు మోదీ ప్రభుత్వానికి తీవ్రమైన రాజకీయ దుష్ప్రచారం, పెట్రోలియం లాబీ కుట్ర"గా కొట్టిపారేయడం ద్వారా ప్రభుత్వం ఈ నిరసనలను ఆపడం కష్టం. అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్రమే వేగంగా స్పందించాల్సి ఉంది.

# తెరపైకి మరో రెండు ఉద్యమాలు..




న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేసిన కాక్రోచ్ వ్యాఖ్యల నుంచి పుట్టుకొచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. మొన్నటి వరకు సోషల్ మీడియా వేదికగా ఉద్యమించిన సీజీపీ నీటి ప్రశ్నపత్రం లీకేజీ, విద్యా వ్యవస్థలో లోపల పై ప్రత్యక్ష ఆందోళన చేపట్టింది. ఏకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా లక్ష్యంగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద నిరసనకు దిగింది. 20 రోజుల పైగా సాగిన ఉద్యమంతో విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇదే స్ఫూర్తితో ఇప్పుడు మరో ఉద్యమం మొదలయ్యే అవకాశం కనిపిస్తుంది. ఇన్ స్టాగ్రామ్ లో అకస్మాత్తుగా పెరిగిన , యువత దృష్టిని ఆకర్షిస్తోంది. కుల ఆధారిత రిజర్వేషన్‌లో మార్పులు, మెరిట్, ఆర్థిక అవసరాల ఆధారంగా అవకాశాలు కావాలని కోరుతూ ఇది వేగంగా వ్యాపిస్తోంది. ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, పౌరుల నేతృత్వంలోని ఉద్యమంగా తమను తాము రూపు దిద్దుకుంటోంది. ఇటీవలి విద్యార్థి నిరసనల (పరీక్షల లీక్‌లు వంటి సమస్యలపై) తర్వాత ఈ ఇన్ స్టాగ్రామ్ పేజీ ఫాలోయింగ్ అకస్మాత్తుగా పెరిగింది. కొన్ని గంటలు/రోజుల్లోనే లక్షల మంది ఫాలోవర్లను చేరుకోవడం వైరల్ అయింది. యూజర్ ప్రకారం 34 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇది ప్రధానంగా జెన్ జెడ్, సాధారణ కేటగిరీ విద్యార్థుల మధ్య చర్చను రేకెత్తించింది. “సమానత్వం, మెరిట్, న్యాయం” వంటి నినాదాలతో ఇది ఆన్‌లైన్‌లో వేగంగా వ్యాపిస్తోంది. ప్రస్తుత కుల ఆధారిత కోటాలను (విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో) సమీక్షించాలని లేదా తొలగించాలని కోరుతూ, మెరిట్, నైపుణ్యం, ఆర్థిక అవసరాల ఆధారంగా అవకాశాలు కావాలని వాదిస్తోంది. కులం బదులు నిజమైన పేదరికం ఆధారంగా సహాయం, అధికారిక ఫారమ్‌లలో కుల ప్రకటనలు తగ్గించడం వంటి అంశాలు ముందుకు వస్తున్నాయి. ఒక తరం/కుటుంబానికి పరిమితం చేయడం లేదా క్రీమీ లేయర్‌ను మరింత కఠినంగా అమలు చేయడం వంటి సంస్కరణలు కూడా చర్చలో ఉన్నాయి. విద్యా అవకాశాల్లో అసమాన కట్–ఆఫ్‌లు, క్రీమీ లేయర్ సమస్యలు, కులం ఇంకా అధికారికంగా కొనసాగడం వంటి అంశాలపై యువతలో నిరాశ కనిపిస్తోంది. సోషల్ మీడియా ద్వారా త్వరగా వ్యాపించే సామర్థ్యం, రాజకీయ పార్టీల నుంచి దూరంగా ఉండాలనే ప్రకటన దీనికి ప్రాచుర్యం తెచ్చాయి. అయితే ఇలాంటి ఆన్‌లైన్ ఉద్యమాలు తరచూ భావోద్వేగంతో పెరుగుతాయి. నిజమైన సామాజిక మార్పుకు ఆఫ్‌లైన్ చర్చలు, విస్తృత సంప్రదింపులు అవసరం. రిజర్వేషన్ కుల స్పృహను కొనసాగిస్తుందని, మెరిట్‌ను బలహీనపరుస్తుందని, ఆర్థికంగా బాగా ఉన్నవారికి కూడా ప్రయోజనం చేకూరుస్తుందని అంటారు. ఆర్థిక ఆధారిత వ్యవస్థ మరింత సమానమని వాదిస్తున్నారు 1950ల నాటి వ్యవస్థను సమీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో చారిత్రక అన్యాయాలు, నేటికీ కొనసాగుతున్న వివక్ష, ప్రాతినిధ్య అవసరం వంటి కారణాలతో రిజర్వేషన్ అవసరమన్న వాదన ఉంది. రిజరేషన్లు అకస్మాత్తుగా తొలగిస్తే అసమానతలు పెరగవచ్చని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోనే త్యాగం ఉంది..!

మహబూబ్‌నగర్,జనసమయం;

;

దేశం కోసం రక్తం చిందించడం, పదవులను త్యాగం చేయడం గాంధీ కుటుంబానికి కొత్తేమీ కాదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడిని ఖండించారు. నీట్ పేపర్ లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ల అమ్మకాలు సాగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా పార్టీ నేతలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తన సొంత నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంలో ఏ ఎగ్జామ్ నిర్వహించినా పేపర్ లీకులు అవుతున్నాయని, దాంతో కోట్లాది విద్యార్థుల జీవితాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్ బీజేపీ నియంతృత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతున్న వారిని అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు.జంతర్ మంతర్ వేదికగా విద్యార్థులు పోరాడుతుంటే, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా విద్యార్థులపై పాశవిక దాడులు చేశారని మండిపడ్డారు. విద్యార్థులకు మద్దతుగా నిలిచి, పార్లమెంటులో ధర్నా చేసిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై దాడులు చేసి అరెస్టు చేయడం దారుణమన్నారు. పేపర్ లీకేజీలపై జంతర్ మంతర్ వద్ద ప్రశ్నించిన విద్యార్థుల తలలు పగలగొట్టారని, బాధ్యుడైన ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపిన రాహుల్ గాంధీపై పోలీసులతో దాడి చేయించారని మండిపడ్డారు. యువత కోసం మోదీని గద్దె



దించే వరకు కాంగ్రెస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. 2019 ఇంటర్ ఫలితాల గోల్‌మాల్‌కు కేటీఆర్ బినామీ సంస్థ 'గ్లోబరీనా'నే కారణమని, అది విద్యార్థుల ప్రాణాలను బలిగొందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆ రోజే దానిపై చర్యలు తీసుకుంటే నీట్, సీబీఎస్ఈ పేపర్ లీకేజీలు జరిగేవి కావన్నారు. ఢిల్లీ బీజేపీ నేతలతో మాట్లాడి కేటీఆర్ ఆ సంస్థకు కాంట్రాక్టులు ఇప్పించారని విమర్శించారు. రాహుల్ గాంధీని అరెస్ట్ చేస్తుంటే రక్తం కూడా వచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. యువత పక్షాన, విద్యార్థులకు అండగా నిలిచేందుకు శాంతియుతంగా నిరసన తెలిపినా కేంద్రం అడ్డుకుంటుందని విమర్శించారు. పేపర్ లీక్ బాధ్యులపై చర్యలు తీసుకోని కేంద్ర ప్రభుత్వం, బాధితులైన విద్యార్థులపై మాత్రం లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. కేంద్రం చేసిన తప్పిదాలను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారని, ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాడుతోందని దేశం మొత్తం గమనిస్తుందన్నారు. కానీ మోదీ ప్రభుత్వం మాత్రం యువత జీవితాలను గాలికొదిలేసి, కోట్ల రూపాయలు క్యాష్ చేసుకుందని మండిపడ్డారు.

# మారని ట్రంప్..భారత్ పై మళ్లీ టారిఫ్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశారు. భారత్ సహా మరో 16 దేశాలపై కొత్త అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. కార్మికుల వెట్టిచాకిరీతో తయారైన ఉత్పత్తుల దిగుమతులపై నిషేధం అమలుకు సంబంధించిన విచారణ అనంతరం అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. భారత్ ఇప్పటికే విదేశీ వాణిజ్య విధానాన్ని సవరించినందుకు 12.5 శాతానికి బదులుగా 10 శాతం టారిఫ్ మాత్రమే విధించింది. భారత్–అమెరికా మధ్య ఒకవైపు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. అమెరికా మధ్యలోనే ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. భారత్ సహా మరో 16 దేశాల నుంచి దిగుమతి అయ్యే కొన్ని ఉత్పత్తులపై 10 శాతం అదనపు సుంకాల్ని విధిస్తున్నట్లు ప్రకటించింది. కార్మికుల బలవంతపు శ్రమతో (వెట్టిచాకిరి) తయారైన ఉత్పత్తుల దిగుమతుల్ని అడ్డుకునే నిబంధనల అమలుపై జరిపిన విచారణ అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా ట్రేడ్ రిప్రెజెంటేటివ్ వెల్లడించింది. ఈ సుంకాల గురించి యూఎస్ ప్రెసిడెంట్ ఎప్పటి నుంచో బెదిరిస్తూ వస్తుండగా తాజాగా వాటిని అమల్లోకి తెచ్చారు.అమెరికా ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 కింది విచారణ చేపట్టింది. కార్మికుల వెట్టిచాకిరీతో తయారైన వస్తువుల దిగుమతుల్ని నిషేధించే చట్టాల్ని ఆయా చట్టాలు అమలు చేస్తున్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించింది. విచారణ అనంతరం నిషేధ నిబంధనలు అమలు చేసిన లేదా చేస్తామని హామీ ఇచ్చిన దేశాలకు 10 శాతం, అలాంటి చర్యలు తీసుకోని దేశాలకు 12.5 శాతం సుంకాల్ని విధించాలని నిర్ణయించింది.జూన్ 14న భారత్ తన విదేశీ వాణిజ్య విధానంలో మార్పులు చేసింది. కార్మికుల బలవంతపు శ్రమతో తయారైన వస్తువుల దిగుమతుల్ని నిషేధించే నిబంధనల్ని చేర్చింది. దీంతో అమెరికా మొదట ప్రతిపాదించిన 12.5 శాతం అదనపు సుంకాలకు బదులు భారత్‌పై తగ్గించి 10 శాతం విధించింది. భారత్‌తో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, కంబోడియా, యూకే ఇలా మొత్తం 17 దేశాలపై 10 శాతం అదనపు సుంకాలు అమలు చేయనున్నట్లు అమెరికా స్పష్టం చేసింది.ప్రస్తుతం ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై తొలి దశ చర్చలు జరుగుతున్నాయి. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల అమెరికా ట్రేడ్ రిప్రెజెంటేటివ్ జేమిసన్ గ్రీర్‌తో సమావేశమయ్యారు. ఒప్పందానికి సంబంధించి ప్రాథమిక రూపురేఖలు ఇప్పటికే ఖరారైనట్లు సమాచారం. వీలైనంత త్వరలోనే ఈ ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.'కార్మికుల వెట్టిచాకిరీతో తయారైన వస్తువులపై చర్యలు తీసుకుంటున్న దేశాల్ని స్వాగతిస్తున్నామని' యూఎస్ ట్రేడ్ రిప్రెజెంటేటివ్ జేమిసన్ గ్రీర్ చెప్పారు. ఈ చర్యల ద్వారా మానవ హక్కుల పరిరక్షణతో పాటు అంతర్జాతీయ వాణిజ్యంలో సమాన అవకాశాలు కల్పించాలనేది తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం విధించిన అదనపు టారిఫ్స్ 10 శాతానికి పరిమితమైనప్పటికీ అమెరికా మార్కెట్‌కు ఎగుమతి చేసే కొన్ని రంగాలపై అదనపు వ్యయభారం పడే అవకాశం ఉంది. ఇప్పటికే సుంకాలు అమల్లో ఉండగా.. ఎంపిక చేసిన వస్తువులపై ఈ అదనపు సుంకాల భారం పడనుంది. అయితే వాణిజ్య ఒప్పందం కుదిరితే భవిష్యత్తులో ఈ సుంకాల భారం తప్పే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

# వాయిదాలతో పోటీ పరీక్షల పార్లమెంట్..

## తెర మీదకు అక్రమ మార్గాల సవరణ బిల్లు



న్యూఢిల్లీ,పేపర్ లీక్‌లపై కేంద్రం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పోటీ పరీక్షల (అక్రమ మార్గాల నిరోధక) సవరణ బిల్లు, 2026ను కేంద్ర ప్రభుత్వం గత నెలసోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లును అయితే, బిల్లును ప్రవేశపెట్టిన కొద్దిసేపటికే ప్రతిపక్ష ఎంపీల నినాదాలు, గందరగోళం మధ్య లోక్ సభ మళ్లీ  వాయిదా వేశారు. దాంతో పేపర్ లీక్ నిరోధక బిల్లుపై చర్చ ఇంకా జరగలేదు.ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ బిల్లును విపక్షాల నినాదాల నడుమ కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ చట్టాన్ని సవరించేందుకు ప్రధాని మోదీ అధ్యక్షతన ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని తెలిసిందే. ఇప్పటికే నీట్ పేపర్ లీక్ కు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు కేంద్రం ఆదేశించింది. నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసు చర్యకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నినాదాలు చేయడంతో పార్లమెంట్‌లో నేడు సైతం మరోసారి గందరగోళం నెలకొనడంతో అంతకుముందు లోక్‌సభ, రాజ్యసభలు రెండూ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. విద్యార్థులపై బలప్రయోగం చేశారు, విచక్షణ లేకుండా పోలీసులు ప్రవర్తించారన్న ఆరోపణలపై జవాబుదారీతనం వహించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు నినాదాలు చేయడంతో, ప్రారంభమైన కొద్దిసేపటికే సభ వాయిదా పడిందిధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం మేరకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. సభలో విపక్షాల ఆందోళనల మధ్య యాంటీ పేపర్ లీక్ బిల్లు ప్రవేశపెట్టగా దీనిపై సభ్యుల సూచనలు స్వీకరించి చర్చ నిర్వహిస్తామని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. అయితే, ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని చర్చను ఇతర అంశాలతో మళ్లించవద్దని ఆయన సూచించారు.కానీ, ప్రతిపక్షాలు మాత్రం ఈ సవరణ బిల్లును తీవ్రంగా విమర్శించాయి. ఈ బిల్లు అనేది శాశ్వత పరిష్కారం కాదని ఆరోపించాయి. విద్యార్థుల నిరసనల నేపథ్యంలో జరిగిన లాఠీచార్జిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. పేపర్ లీక్ ఘటనలతో కేంద్ర విద్యాశాఖ మంత్రి

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయం కూడా చర్చకు వచ్చింది.ఈ కొత్త పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు 2026 ప్రకారం.. ఇక పేపర్ లీక్ కేసులపై దర్యాప్తు రెండు నెలల్లోగా పూర్తి చేయాలి. పరీక్షలలో పేపర్ లీక్‌లు లేదా అక్రమ పద్ధతులకు పాల్పడిన వ్యక్తులకు కనీసం ఐదేళ్ల నుంచి గరిష్టంగా పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమానా విధించాలని ఈ బిల్లులో పేర్కొన్నారు. సంఘటిత నేరాలకు కనీసం ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 10 కోట్ల వరకు జరిమానా పడుతుంది.ప్రస్తుతం చట్టాల ప్రకారం.. వ్యక్తిగతంగా పేపర్ లీక్‌కు పాల్పడితే 3 ఏళ్ల నుంచి 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5 ఏళ్ల నుంచి 10 ఏళ్ల జైలు, రూ. కోటి వరకు జరిమానా విధిస్తారు.బిల్లులోని కొత్త సవరణలకు ఆమోదం లభిస్తే.. తీవ్రమైన కేసుల్లో గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే ఛాన్స్ ఉంటుంది. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంచడంతో పాటు పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలనే లక్ష్యంతోనే కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది.

**ధర్మేంద్రకు ఘన స్వాగతం,**

నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన బీజేపీ ఎంపీ ధర్మేంద్ర ప్రధాన్, ఇవాళ తొలిసారి పార్లమెంట్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఎన్డీయే మిత్రపక్షాల నుంచి అనూహ్య రీతిలో ఘన స్వాగతం లభించింది. మరోవైపు విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం జరిగిందంటూ విపక్షాలు పార్లమెంట్ ప్రాంగణంలోనే నిరసనకు దిగాయి. దీంతో పార్లమెంట్‌లో భిన్నమైన వాతావరణం కనిపించింది. ఉదయం ప్రధాన్ పార్లమెంట్ ప్రాంగణంలోకి రాగానే.. మకార్ ద్వార్ వద్ద గుమిగూడిన బీజేపీ, ఎన్డీయే ఎంపీలు 'ధర్మేంద్ర ప్రధాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. ఆయనను గౌరవసూచకంగా లోపలికి తీసుకెళ్లి, సంప్రదాయ టోపీని బహూకరించారు. ఈ క్లిష్ట సమయంలో తమ నేతకు సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్నామని అధికార కూటమి ఈ చర్య ద్వారా స్పష్టమైన సంకేతాలు పంపింది.ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో విపక్ష ఎంపీలు పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన చేపట్టారు. నీట్ ఆందోళనల సందర్భంగా జులై 20న విద్యార్థులు చేపట్టిన 'సంసద్ చలో' యాత్రపై పోలీసులు విచక్షణారహితంగా వ్యవహరించారని ఆరోపిస్తూ, 'శిక్షా చోరీ' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఈ నిరసనలో పాల్గొన్నారు. విద్యార్థులపై పెట్టిన క్రిమినల్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కోరారు. విద్యార్థులపై పోలీసుల చర్యల విషయంలో హోంమంత్రి స్పందించే వరకు సభా కార్యకలాపాల్లో పాల్గొనకూడదని విపక్షాలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలోని లోపాలపై దేశవ్యాప్తంగా విద్యార్థుల నుంచి తీవ్ర నిరసనలు వెల్లువెత్తడంతో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ గందరగోళాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని దేశ వ్యతిరేక శక్తులు లబ్ధి పొందకుండా నిరోధించడానికే తాను తప్పుకుంటున్నట్లు ప్రధాన్ తన రాజీనామా సందర్భంగా పేర్కొన్నారు.



# గ్రాస్ రూట్ కు దూరంగా కవిత..



హైదరాబాద్,జనసమయం;

మొగుడు కొట్టినందుకు కాదు తోటికోడలు నవ్వినందుకే నే ఏడుస్తున్నా" అనే నానుడి తెలంగాణ రాజకీయాల్లో అచ్చం సరిపోతుంది. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన విమర్శలు విన్నప్పుడు ప్రతి ఒక్కరికీ ఇదే నిజమనిపిస్తుంది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు గురించి, లాభనష్టాల గురించి లోతుగా లెక్కలు వేసుకున్న తర్వాతే కేటీఆర్ విద్యార్థులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. కానీ కవిత మాత్రం ఆ మాత్రం ధైర్యం కూడా చేయలేకపోయారు. దాదాపు నెలరోజులుగా ఢిల్లీలో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనలు చేస్తున్నా, ఆ పోరాటాలు ఎంతో ఉద్రిక్తంగా మారినా ఆమె ఎప్పుడూ మొక్కుబడిగా స్పందించారే తప్ప విద్యార్థులకు నిజమైన అండగా నిలబడే ప్రయత్నం ఎన్నడూ చేయలేదుఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలు పూర్తిగా ముగిసిన తర్వాత మీడియా ముందుకు వచ్చి తాపీగా మాట్లాడడం ఆమె వైఫల్యానికి నిదర్శనం. ఆ సమయంలో ఊరుకుంటే బాగుండేది కానీ ఆమె అనవసరమైన విమర్శలకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు విద్యార్థులతో కలిసి శనివారం సాయంత్రం భారీ ర్యాలీలో పాల్గొనడాన్ని ఆమె తీవ్రంగా తప్పుపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల విజయాన్ని స్వయంగా తన ఖాతాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థులు ఎక్కడ ప్రశ్నిస్తారో అనే భయంతోనే రేవంత్ రెడ్డి ఈ కొత్త నాటకాలు ఆడుతున్నారని ఆమె ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పోరాటాలు చేయకుండా కేవలం మాటలతో కాలక్షేపం చేసే నాయకులకు ఇటువంటి విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. కాంగ్రెస్ పార్టీకి మొదట్నుంచీ విద్యార్థుల విషయంలో స్పష్టమైన వైఖరి ఉంది. ఆ పార్టీ ఎలాంటి ఉద్దేశ్యాలు కలిగి ఉన్నప్పటికీ ఈ ఆందోళనలకు బహిరంగంగానే తన సంఘీభావం తెలిపింది. పార్లమెంటు లోపల, బయట విద్యార్థుల తరపున గట్టిగా పోరాడింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, మంత్రులు, ఆ పార్టీ సీనియర్ నేతలు అందరూ విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు నిర్వహించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు కూడా ప్రత్యక్షంగా నిరసనల్లో పాల్గొన్నారు. కనుక విద్యార్థుల ఆందోళనలలో కాంగ్రెస్ పార్టీ కూడా ఒక భాగస్వామి అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కష్టకాలంలో విద్యార్థులకు అండగా ఉన్న పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేవలం ప్రజలకోసం పోరాడే వారికే ఉంటుంది. ఈ సుదీర్ఘ ఆందోళనలకు పూర్తిగా దూరంగా ఉండిపోయిన కల్వకుంట్ల కవిత, విద్యార్థులకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని ఆక్షేపించడం చూస్తే అసలు విషయం అర్థమవుతుంది. ఈ రాజకీయ క్రెడిట్ అంతా తనకు దక్కలేదు, కేవలం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందనే తీవ్రమైన బాధతోనే ఆమె ఈవిధంగా మాట్లాడినట్లు స్పష్టంగా అనిపిస్తుంది. ప్రజల సమస్యల కంటే రాజకీయ లబ్ధి, క్రెడిట్ కోసమే బీఆర్ఎస్ నాయకులు

పాకులాడుతున్నారనే విమర్శలకు ఈ ఘటన మరో ఉదాహరణగా నిలిచింది. కష్టపడి పనిచేసే వారికే ఫలితం దక్కుతుందనే కనీస సత్యాన్ని గ్రహించలేక కవిత ఇలాంటి విమర్శలు చేయడం ద్వారా తన రాజకీయ అపరిపక్వతను మరోసారి బయటపెట్టుకున్నారు.సొంత పార్టీ నాయకులు సైతం క్షేత్రస్థాయిలో ప్రజల్లో ఉంటుంటే, అధ్యక్షురాలి హోదాలో ఉన్న కవిత మాత్రం కేవలం మాటల గారడీకి పరిమితం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి ఇతరులపై బురదజల్లే సంస్కృతిని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా మార్చుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం మానేసి నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తే ప్రజలు హర్షిస్తారు. కానీ కేవలం ఈర్ష్య, అసూయలతో మాట్లాడే నాయకులకు భవిష్యత్తులో ప్రజలే సరైన గుణపాఠం చెబుతారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యానాలు ఆమె రాజకీయ పరిపక్వత లోపాన్ని ఎత్తిచూపుతున్నాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమాత్రం ఇబ్బంది పెట్టలేవని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

# చరిత్రను మరచిన జాతికి భవిష్యత్తు ఉండదు



గంగవరం రామకృష్ణారెడ్డి
(రచయిత, పాత్రికేయుడు)



మహాకవి దాశరథి

వనపర్తి ,( జన సమయం ): తెలంగాణ చరిత్రను, ప్రజల ఆత్మగౌరవాన్ని, అణచివేతకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని అక్షరాల్లో చిరస్థాయిగా నిలిపిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు. ఆయన 102వ జయంతి సందర్భంగా మహాకవిని స్మరించుకోవడం అంటే కేవలం ఒక కవిని గుర్తు చేసుకోవడం కాదు; తెలంగాణ పోరాట చరిత్రను, మన మూలాలను, మన ఆత్మగౌరవాన్ని స్మరించుకోవడం."చరిత్రను మరచిపోయిన సమాజం భవిష్యత్తును నిర్మించుకోలేదు." ఈ సత్యాన్ని ప్రతి తరం గుర్తుంచుకోవాలి. దాశరథి వంటి మహనీయుల సాహిత్యం, త్యాగం, భావజాలాన్ని నేటి యువతకు, రేపటి తరాలకు అందించడం మనందరి బాధ్యత. అలా చేయలేకపోతే మన చరిత్ర కొత్త తరాలకు తెలియదు. చరిత్రను మరచిపోయినప్పుడు విలువలు కనుమరుగవుతాయి; సమాజ నిర్మాణానికి కావలసిన దిశ కూడా కోల్పోతుంది. దాశరథి కలం తెలంగాణ ప్రజల గుండె చప్పుడు. ఆయన రచనలు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం కోసం సాగిన ప్రజా పోరాటానికి సజీవ సాక్ష్యాలు. అందుకే ఆయన సాహిత్యం ప్రతి ఇంటికీ, ప్రతి విద్యార్థికీ చేరాలి.దాశరథి 102వ జయంతి సందర్భంగా ఆ మహాకవికి నా వినమ్ర నివాళులు. ఆయన చూపిన మార్గం, ఆయన సాహిత్య స్ఫూర్తి తరతరాలకు వెలుగునిస్తూ తెలంగాణ ఆత్మను చిరస్థాయిగా నిలబెట్టాలని ఆకాంక్షిస్తున్నాను.

# తెలంగాణలో గ్రామీణ ప్రగతి కి బాటలు



హైదరాబాద్, జనసమయం;తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల విస్తరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా హ్యామ్ విధానంలో 18,472 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మొదటి విడతలో 2,678 గ్రామాల్లో 7,450 కిలోమీటర్ల పనులకు టెండర్లు పూర్తయ్యాయి. మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగులో ఆగస్టు రెండో వారంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ పనులను ప్రారంభిస్తారు. రవాణా సౌకర్యం లేని 179 మారుమూల గ్రామాలకు సైతం ఈ పథకం ద్వారా కొత్త రోడ్లు దక్కనున్నాయి.తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని సమూలంగా మార్చే లక్ష్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు రంగం సిద్ధమైంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన కార్యాచరణ ప్రకారం.. వచ్చే నెలలో ఈ బృహత్తర ప్రాజెక్టు లాంఛనంగా ప్రారంభం కానుంది. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ ముందడుగు వేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో రవాణా రంగం కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల విస్తరణ, ఆధునికీకరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం నమ్ముతోంది. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానించేందుకు సరికొత్త ప్రణాళికలకు రూపకల్పన చేసింది. ఇప్పటికే మండల కేంద్రాలను జిల్లా కేంద్రాలతో అనుసంధానిస్తూ డబుల్ రోడ్లు వేయగా.. ఇప్పుడు గ్రామాల్లోని రోడ్లపై సర్కార్ ఫోకస్ పెట్టింది.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ రోడ్ల నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభంకానున్నాయి. గిరిజన, వెనుకబడిన ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని సర్కార్ లక్ష్యంగా పెట్టుకొని కార్యచరణ సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ విధానంలో 6,703 గ్రామాలను కలుపుతూ 18,472 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రాథమిక దశలో 2,678 గ్రామాల్లో

7,450 కిలోమీటర్ల మేర రహదారుల విస్తరణ, పునర్నిర్మాణ పనుల నిమిత్తం ఇప్పటికే టెండర్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఇప్పటివరకు ఎలాంటి రవాణా లేదా రోడ్డు సౌకర్యం నోచుకోని 179 మారుమూల గ్రామాలను గుర్తించి, వాటిని అనుసంధానిస్తూ 934 కిలోమీటర్ల మేర రహదారులను ప్రాధాన్య క్రమంలో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం పంచాయతీరాజ్ శాఖ భారతీయ రిజర్వ్ బ్యాంకు అనుమతి కోరుతూ అధికారికంగా లేఖ రాసింది. ఈ నెలాఖరు నాటికి ఆమోదం లభిస్తుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమోదం రాగానే... వచ్చే నెల 15 నాటికి నిర్మాణ సంస్థలతో అధికారిక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆ తర్వాత ఆగస్టు రెండో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా పనులు ప్రారంభమై.. రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో పనులు వేగవంతం కానున్నాయి. ఈ రహదారులు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అంటున్నారు.

# ముందస్తుగా గుర్తిద్దాం క్యాన్సర్‌ను జయిద్దాం..

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ,జనసయమయం;విపంచి ఆడిటోరియంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ప్రారంభించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు.వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయించుకోవడం కంటే, రాకముందే గుర్తించి నివారించుకోవడం ఉత్తమ మార్గం అని మాజీ మంత్రి బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు స్పష్టం చేశారు.ప్రారంభ దశలో గుర్తింపే క్యాన్సర్‌పై విజయానికి కీలకం అన్నారు. సిద్ధిపేటలోని విపంచి ఆడిటోరియంలో సింధూ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్న రెండు రోజుల ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ. ఆరోగ్యం కంటే గొప్ప సంపద మరొకటి లేదని, వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందుగానే గుర్తించి నివారించుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు.క్యాన్సర్ కు భయపడాల్సిన అవసరం లేదని, ప్రారంభ దశలో గుర్తిస్తే అనేక రకాల క్యాన్సర్లను పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు.ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని



సూచించారు. కేన్సర్ వ్యాధితో కుటుంబాలు అన్ని రకాలుగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మారిన జీవనశైలి ఆహారపు అలవాట్లు క్యాన్సర్ కేసుల పెరుగుదలకు కారణమవుతున్నాయి అన్నారు. ఈ శిబిరంలో నిర్వహిస్తున్న మామోగ్రామ్, పాప్ స్మియర్ వంటి పరీక్షలు సాధారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చవుతాయని, ఇక్కడ మాత్రం పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# క్యూర్ లో ఇళ్ల నిర్మాణ అడుగులు

హైదరాబాద్, జనసమయం; గ్రేటర్ హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ పథకం సందేహాల నివృత్తికి హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసిన ప్రత్యేక కాల్‌సెంటర్ నంబరు 040-24603572ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా 7680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని రూ. 10 వేల దరఖాస్తు రుసుం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. పారదర్శకంగా ఇళ్లు కేటాయిస్తామని.. ఎటువంటి రాజకీయాలకు తావుండదని మంత్రి స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలో పేద, దిగువ మధ్యతరగతి ప్రజలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల్లోని సందేహాలను నివృత్తి చేసేందుకు హౌసింగ్ బోర్డు ప్రత్యేక కాల్‌సెంటర్ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని హౌసింగ్ బోర్డు కార్యాలయంలో శనివారం రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ కాల్ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు గూడు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ పథకంపై ఎలాంటి గందరగోళం, అపోహలకు గురికావద్దని ఆయన స్పష్టం చేశారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతోనే ఈ కాల్‌సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకానికి సంబంధించి దరఖాస్తు విధానం, అర్హతలు, అవసరమైన పత్రాలు, చెల్లింపుల ప్రక్రియ, ఇళ్ల కేటాయింపులపై పూర్తి అధికారిక సమాచారం కోసం ప్రజలు 040-24603572 నంబరును సంప్రదించవచ్చునని చెప్పారు. ప్రజలు మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా ఈ కాల్ సెంటరుకు



ఫోన్ చేయాలని మంత్రి కోరారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని చెప్పారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం ఈ కేంద్రాన్ని తెలుగు, హిందీ, ఇంగ్లిషు, ఉర్దూ నాలుగు భాషలలో అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనివల్ల వివిధ ప్రాంతాలకు చెందిన నగర ప్రజలు తమకు నచ్చిన భాషలో అధికారులతో మాట్లాడి సమాచారం సేకరించడానికి వీలవుతుంది. క్యూర్ పరిధిలో మొత్తం లక్ష ఇళ్ల నిర్మాణ లక్ష్యంలో భాగంగా.. తొలి విడతగా 7680 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి సిఫారసులకు తావులేకుండా పారదర్శక విధానాన్ని అవలంబిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే ప్రజలు తాము ఏ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడే ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒక కుటుంబం నుంచి కేవలం ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరించబడుతుంది. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కచ్చితంగా ఒక ఫ్లాట్ మాత్రమే కేటాయిస్తారు. దరఖాస్తు సమయంలో చెల్లించాల్సిన రూ.




10 వేల మొత్తాన్ని కేవలం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలి. నకిలీ దరఖాస్తులను నియంత్రించడానికి, ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతను పాటించడానికి ఈ డిజిటల్ విధానాన్ని తప్పనిసరి చేశారు. ఒకవేళ ఎవరికైనా ఇల్లు మంజూరు కాకపోతే ఎలాంటి కోతలు లేకుండా ఆ మొత్తాన్ని తిరిగి అదే ఖాతాకు వాపసు పంపిస్తారు. కాగా, ఈ కాల్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌతమ్, హౌసింగ్ బోర్డు సీఈ రమణారెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొని ప్రాజెక్టుకు సంబంధించిన విధివిధానాలను వివరించారు .

**కేటుగాళ్ల పట్ల జాగ్రత్త– సీపీ**

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ టవర్స్ కేటాయింపు ప్రక్రియను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేసే అవకాశం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. లబ్ధిదారులు, సాధారణ ప్రజలు సైబర్ మోసాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రూ.10 వేల ముందస్తు డిపాజిట్ పేరుతో సైబర్ కేటుగాళ్లు నకిలీ కాల్స్, మెసేజ్‌లు పంపే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. 'ఈ రోజే ఆఖరు తేదీ, వెంటనే చెల్లించకపోతే ఇల్లు రాదు' అంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించి సులువుగా డబ్బులు గుంజడానికి నేరగాళ్లు ప్రయత్నిస్తారని తెలిపారు. అంతేకాకుండా.. వాట్సాప్ ద్వారా అపరిచిత లింకులు, ఏపీకే ఫైళ్లను పంపి మొబైల్‌ను హ్యాక్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి లింక్స్ అస్సలు ఓపెన్ చేయవద్దని చెప్పారు. అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్‌లను పోలి ఉండే నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించి అమాయకుల వ్యక్తిగత వివరాలను సైబర్ నేరగాళ్లు సేకరిస్తున్నారని సీపీ పేర్కొన్నారు. ఈ గృహనిర్మాణ పథకంలో దళారులకు, మధ్యవర్తులకు ఎలాంటి పాత్ర లేదని సజ్జనార్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్, ఓటీపీలను అపరిచితులకు ఎవరికీ ఇవ్వకూడదని తెలిపారు. స్క్రీన్ షేరింగ్, రిమోట్ యాక్సెస్ యాప్‌లను ఇతరుల మాటలు నమ్మి మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేయకూడదని హెచ్చరించారు. డబ్బులు రీఫండ్ పొందడానికి ఎప్పుడూ యూపీఐ పిన్ ఎంట్రీ చేయాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా అజాగ్రత్త వల్ల సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రజలకు సూచించారు.

# పాలమూరు జిల్లాల్లో మాల్దీవుల తరహాలో సోమశిల



మహబూబ్ నగర్,జనసమయం;అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఎకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13.75 కోట్లతో భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. మన్ననూర్, సలేశ్వరం, సోమశిల, దోమలపెంట ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రత్యేక సర్క్యూట్లను అభివృద్ధి చేయనున్నారు. సోమశిలను మినీ మాల్దీవులుగా తీర్చిదిద్దడంతో పాటు, దోమలపెంటలో క్రూయిజ్ విహారం, ఫర్హాబాద్‌లో సాహస క్రీడలు, చెంచు గిరిజనులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ ప్రాజెక్టును దశలవారీగా అమలు చేయనున్నారు.లాహిరి.. లాహిరి.. లాహరిలో... అంటూ అందాల నల్లమల అడవుల మధ్యలోని కృష్ణా బ్యాక్‌వాటర్‌లో బోటింగ్, సాహస క్రీడలు, ట్రెక్కింగ్ మార్గాలు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో పర్యాటకులకు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమ్రాబాద్ అడవులను అంతర్జాతీయ ప్రమాణాలతో ఎకో టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రకృతి సంపదను కాపాడుతూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం, స్థానిక చెంచు గిరిజనులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా రూ.13.75 కోట్లతో ఎకో టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. అటవీశాఖ, అటవీ అభివృద్ధి సంస్థ, పర్యాటక అభివృద్ధి సంస్థలు ఇటీవల ఈ ప్రణాళికలపై చర్చించగా.. మన్ననూర్, సలేశ్వరం, సోమశిల, దోమలపెంట, ఫర్హాబాద్ ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రత్యేక సర్క్యూట్లు రూపుదిద్దుకోనున్నాయి.మన్ననూర్ అభివృద్ధికి రూ.7.20 కోట్లను కేటాయించగా.. ఈ నిధులతో ఫర్హాబాద్‌లో కొత్త వాచ్ టవర్, ప్రతాపరుద్ర కోట అభివృద్ధి, ఉమామహేశ్వరం ఆలయం వద్ద గెజిబోకు రూ.70 లక్షలు, ఆధునిక సఫారీ వాహనాలు, ప్రత్యేక టూరిస్టు బస్సులకు రూ.3.5 కోట్లు, ప్రధాన ప్రవేశ ద్వారాలకు రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. ఇక కృష్ణా నది బ్యాక్‌వాటర్ అందాలతో ఆకట్టుకునే సోమశిలను మినీ మాల్దీవులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రూ.5.50 కోట్లతో ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా హైస్పీడ్ జెట్ స్కీయింగ్‌కు రూ.కోటి, ఎకో ఫ్రెండ్లీ వసతికి రూ.కోటి, సన్‌సెట్ బోటింగ్‌కు రూ.1.50 కోట్లు, ట్రైల్స్, ఏటీవీ రూట్లు, వ్యూపాయింట్లకు రూ.2 కోట్లు ఖర్చు చేయనున్నారు.సలేశ్వరం–మన్ననూర్ సర్క్యూట్ అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించగా.. ఇక్కడ మన్ననూర్ గేట్‌వే, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ, ట్రెక్కింగ్, సందర్శకుల ప్రవేశ–నిష్క్రమణ వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. చెంచుల జీవన విధానం తెలుసుకునే కేంద్రం, సావనీర్ షాప్‌లను కూడా ఇక్కడ అభివృద్ధి చేయనున్నారు. మరోవైపు దోమలపెంటలో కృష్ణా బ్యాక్‌వాటర్‌లో దోమలపెంట నుంచి అక్కమహాదేవి గుహల వరకు క్రూయిజ్ బోటు సేవలను ప్రారంభించనున్నారు. ఒక్కోటి 12 సీట్లు ఉండే మూడు బోట్లతో ఈ సేవలను నిర్వహించడానికి రూ.55 లక్షలు కేటాయించారు. సందర్శకుల వసతి, వ్యూపాయింట్ల ఏర్పాటు ద్వారా దోమలపెంటను కొత్త పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ ప్రాజెక్టును అత్యంత వ్యూహాత్మకంగా మూడు దశల్లో అమలు చేయనున్నారు. తొలి దశలో 2026–27 నాటికి సలేశ్వరం సర్క్యూట్, సోమశిల, దోమలపెంట మార్గాలను అభివృద్ధి చేస్తారు.

# విద్యార్థుల ఆందోళనతో తల్లడిల్లిన " ఢిల్లీ "..!!





*నీట్ పరీక్ష లీకేజికి బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో చేపట్టిన దీక్షలు తీవ్ర రూపం దాల్చి లక్షలాది మంది విద్యార్థులు, తల్లి దండ్రులు, మేధావులు, రాజకీయ పార్టీ లు ఉద్యమానికి సంఘీభావం తెలుపడం తో ఢిల్లీ జంతర్ మంతరు వీదులు నినాధాలతో హోరేతించాయి. పార్లమెంట్ ముట్టడి కాస్తా.. విద్యార్థుల మీద పోలీసుల లాఠీఛార్జి, టియర్ గాస్, వాటర్ కెనన్ లతో దాడి చేయడం దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం మీద నిరసన వ్యక్తం అయింది. ప్రతి పక్ష కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ తో సహా ప్రధాని ఇంటి ముందు విద్యార్థుల మీద దాడిని నిరసిస్తూ నిరసనకు దిగడం తో ఉద్యమం రాజుకుంది. పార్లమెంట్ రెండు సభలు వాయిదాల పర్వం కొనసాగింది. ఎట్టకేలకు కేంద్రం దిగి వచ్చి కేంద్ర విద్యా శాఖ మంత్రి చేత రాజీనామా చేయించారు. సుప్రీం కోర్ట్ సైతం విద్యార్థుల మీద కేసులు ఎత్తివేయాలని ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం కూడా కొత్త చట్టాలను ప్రవేశ పెట్టాల్సి వచ్చింది.* *(న్యూదిల్లీ నుండి జర్నలిస్టు బండివిజయ్ కుమార్)*

రాహుల్ గాంధీ నిరసన అనంతరం దేశ రాజకీయాల్లో పెను మార్పులు చోటుచేసుకున్నాయి మరియు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ ధర్నా కారణంగా పార్లమెంట్‌తో పాటు దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ ఉత్కంఠ నెలకొంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, పరిణామాలు కింద ఇవ్వబడ్డాయి:

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా

మొదటి విజయం: విద్యార్థుల ఆందోళనలు, విపక్షాల ఒత్తిడికి తలొగ్గి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జూలై 25, 2026న తన పదవికి రాజీనామా చేశారు.

కొత్త బాధ్యతలు: ప్రధాని మోదీ సిఫార్సు మేరకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలను అప్పగించారు. ప్రభుత్వ అంగీకారం: నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం అంగీకరించింది.

2. బీజేపీ మరియు ప్రభుత్వ తీవ్ర స్పందన

దేశవ్యాప్త నిరసనలు: రాహుల్ గాంధీ ప్రధాని నివాసం ముట్టడిని నిరసిస్తూ బీజేపీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టింది.

విమర్శలు: లోక్‌సభ ప్రతిపక్ష నేతగా ఉండి రాహుల్ గాంధీ హై-సెక్యూరిటీ జోన్ అయిన ప్రధాని నివాసం వద్ద ధర్నా చేయడం "బాధ్యతారాహిత్యం" మరియు "చిల్లర రాజకీయం"




అని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. చట్టసభల్లో చర్చ: ఏవైనా విభేదాలు ఉంటే పార్లమెంట్‌లో చర్చించాలి కానీ, ఇలా రోడ్లపైకి రావడం ప్రజాస్వామ్య నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది.

**విపక్షాల అంతర్గత విభేదాలు**

ముందుగా సమాచారం ఇవ్వకపోవడం: ప్రధాని ఇళ్లను ముట్టడించే ముందు కాంగ్రెస్ పార్టీ తమ కూటమిలోని మిగిలిన భాగస్వామ్య పక్షాలను సంప్రదించలేదు. కూటమి నేతల అసంతృప్తి: ఈ నిరసనలో సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పాల్గొన్నప్పటికీ, తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ వంటి ఇతం కూటమి పార్టీలు కాంగ్రెస్ ఒంటరి నిర్ణయాన్ని తప్పుపట్టాయి. ఇది ఆకస్మిక (తక్షణ) నిర్ణయమని రాహుల్ గాంధీ తర్వాత వివరణ ఇచ్చారు.

**ప్రస్తుత తాజా పరిస్థితి**

**కొనసాగుతున్న పోరు:** విద్యార్థులపై పెట్టిన పోలీసు కేసులను పూర్తిగా ఉపసంహరించుకోవాలని, హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేస్తున్నారు. పార్లమెంట్ వేదికగా: ఈ రోజు కూడా రాహుల్ గాంధీ, ఖర్గే నేతృత్వంలో విపక్షాలు పార్లమెంట్ ఆవరణలోనే నిరసనలు కొనసాగిస్తున్నారు.

# సుప్రీం కోర్ట్ చారిత్రక తీర్పు

న్యాయం నిటారుగా ప్రజల కోసం నిలబడ్డ రోజు జంతర్ మంతర్ యువతకు సుప్రీంకోర్టు అండన్యూఢిల్లీ జంతర్ మంతర్ లో కేంద్ర ప్రభుత్వ తప్పుడు వైఖరికి సుప్రీంకోర్టు చెక్



**విద్యా వ్యవస్థలో అవకతవకలు,** NEET తో సహా పలు పరీక్షా పేపర్ లీకులపై న్యాయం కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన యువతను కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులు అత్యంత తప్పుగా, కఠినంగా ట్రీట్ చేసిన తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం

చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహన లతో కూడిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ కేసులో కీలక తీర్పు వెలువరించింది.

**కేంద్రం చేసిన తప్పేంటి?**

ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన అనేది రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కు అని తెలిసి కూడా, ప్రశ్నించిన యువతను నేరస్థుల్లా చూడటం. పేపర్ లీకులపై సమాధానం చెప్పాల్సింది పోయి, నిరసనలను అణచివేయడానికి పోలీసులతో అధిక బలప్రయోగం చేయించడం. పోలీసులు అమాయకులపై అతిగా బలప్రయోగం చేశారన్న ఆరోపణలను కోర్టు సీరియస్ గా తీసుకుంది.

**సుప్రీంకోర్టు ప్రభుత్వ తప్పులను ఎలా సరిదిద్దింది?**

ధర్మాసనం కేంద్రానికి, సంబంధిత అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేసింది:బలవంతపు చర్యలు వద్దు: నిరసనల్లో పాల్గొన్న యువతపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని స్పష్టంగా ఆదేశించింది. ఎలాంటి క్రిమినల్ నేపథ్యం లేని వారిపై వేధింపులు ఆపాలని చెప్పింది.

**మైనర్ల తక్షణ విడుదల:** అరెస్టు చేసిన 18 ఏళ్లలోపు బాలబాలికలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది.

సాక్ష్యాల భద్రత: పోలీసు అత్యుత్సాహాన్ని నిరూపించే జజుం, డ్రోన్, బాడీ కెమెరా, వైర్లెస్ కమ్యూనికేషన్ ఫుటేజ్ తో సహా అన్ని డిజిటల్ ఆధారాలను భద్రపరచాలని ఆదేశించింది.

**స్వతంత్ర విచారణకు మార్గం:** పోలీసు బలప్రయోగంపై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ అవసరమని పేర్కొంటూ, లేదా ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని తెలిపింది.

ప్రభుత్వం తన తప్పును తెలుసుకుని, ఉద్యమ ప్రతినిధులతో చర్చల తర్వాత లను ఉపసంహరించుకోవడానికి, బాధితులకు పరిహారం ఇవ్వడానికి అంగీకరించేలా చేసింది ఈ తీర్పే. ఈ తీర్పు కేవలం జంతర్ మంతర్ యువతకు మాత్రమే కాదు, దేశంలో ప్రశ్నించే ప్రతి గొంతుకకు రాజ్యాంగం అండగా ఉందని చాటిన చారిత్రక తీర్పు.

# ఢిల్లీ ప్రభుత్వం చెప్పినది

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ ఇటీవల జరిగిన నిరసనలలో పాల్గొన్న యువతపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబోమని గురువారం హోం శాఖ తెలిపింది. జూలై 29న సాయంత్రం 6 గంటల వరకు జరిగిన నిరసనలకు సంబంధించి ఢిల్లీ పోలీసులు 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఈ కేసులను ‘‘భవిష్యత్తులో ఎలాంటి విచారణ లేకుండా మూసివేసినట్లుగా పరిగణిస్తామని’’ ప్రభుత్వం ఇప్పటికే అరెస్టు చేయబడిన/నిర్బంధంలో ఉన్న వారి విడుదల కోసం సమీక్షను త్వరితగతిన పూర్తి చేస్తారు. ఎవరికి వర్తించదు

**ఈ రక్షణ వీరికి వర్తించదు:**

1. “నేర చరిత్ర” ఉన్న వ్యక్తులు

2. జూలై 20న జంతర్ మంతర్ వద్ద బొద్దింక జనతా పార్టీ ‘చలో సంసద్’ మార్చ్ సందర్భంగా హింస లేదా విధ్వంసానికి పాల్పడిన వారు. నిఘా ద్వారా, గతంలో నేర చరిత్ర ఉన్న 2,873 మందిని, మరియు ఇందులో పాల్గొన్న నేర చరిత్ర కలిగిన 2,800 మందికి పైగా వ్యక్తులను గుర్తించినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.

నేపథ్యం

నీట్-యూజీ పేపర్ లీక్ సమస్యలపై బొద్దింక జనతా పార్టీ (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహించింది.

నిరసన చేస్తున్న విద్యార్థులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని, మరియు నేర చరిత్ర లేనంత వరకు మైనర్లను విడుదల చేయాలని జూలై 28న సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రధాన్ రాజీనామా అనంతరం, విద్యార్థి నిరసనకారులపై ఉన్న అన్ని కేసులను ఉపసంహరించుకోవడానికి ప్రభుత్వం అంగీకరించిందని కేంద్రం మరియు సీజేపీ సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించాయి. దీని తర్వాతే ఢిల్లీ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

వార్తలలోని ఇతర విద్యార్థి సంబంధిత ఢిల్లీ కేసులు

ఏయూడీ: ముగ్గురు విద్యార్థుల సస్పెన్షన్‌లను ఉపసంహరించుకోవడానికి అంబేద్కర్ విశ్వవిద్యాలయం అంగీకరించడంతో, ఢిల్లీ హైకోర్టు ఒక పిటిషన్‌ను మూసివేసింది.

ఈడబ్ల్యూఎస్ అడ్మిషన్లు: ఖరీదైన పుస్తకాల కారణంగా ప్రైవేట్ పాఠశాలలు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులను చదువు మానేయమని బలవంతం చేస్తున్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు ప్రభుత్వ వివరణ కోరింది.

# పీఠం కదిలింది

## విద్యార్థుల పోరాటం ముందే తలవంచిన కేంద్రం..

## -- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా!

దేశ రాజధాని ఢిల్లీ వేదికగా సాగిన చారిత్రాత్మక విద్యార్థి ఆందోళనల ముందే కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు దిగిరాక **తప్పలేదు.** నీట్ యూజీ ప్రవేశ పరీక్షల్లో చోటుచేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీ వివాదాలపై నెలకొన్న నిరసనల ఉద్ధృతికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గత నెల జులై 25, 2026న తన పదవికి రాజీనామా సమర్పించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని



ప్రభుత్వంలో తీవ్రమైన ప్రజా/విద్యార్థి ఉద్యమం కారణంగా ఒక కీలక కేబినెట్ మంత్రి రాజీనామా చేయడం ఇది తొలిసారి కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

**జంతర్ మంతర్ వేదికగా పోరాట పటాలం,**

మే 3న జరిగిన నీట్‌యూజీపవేశ పరీక్షల లీకేజీ వివాదం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన పథంలోకి దిగారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ యన్.టి.ఏ నిర్వహణలోని లోపాలను ఎండగడుతూ, విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు, యువత డిమాండ్ చేశాయి. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సాగిన ఆందోళనలకు మద్దతుగా సత్యాగ్రహాలు, నిరసన ర్యాలీలు వెల్లువెత్తాయి. ఆందోళనలు గల్లీల నుంచి పార్లమెంట్ వరకూ విస్తరించడంతో ప్రభుత్వంపై ఒత్తిడి తీవ్రస్థాయికి చేరింది.

**రాజీనామా లేఖలో ఏముంది?**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పంపిన రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ పలు కీలక అంశాలను ప్రస్తావించారు: "గత నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో నాకు అవినాభావ సంబంధం ఉంది. దేశ యువశక్తి ఆందోళనల్లో చిక్కుకుపోవడం, సామాజిక గందరగోళానికి దారితీయడం నన్ను ఎంతగానో బాధించింది. విద్యార్థుల ప్రయోజనాలను, దేశ భద్రతను దృష్టిలో ఉంచుకునే నేను ఈ నిర్ణయం తీసుకున్నాను. విద్యార్థుల భవిష్యత్తు ఏ చట్టపరమైన చిక్కుల్లో పడకూడదన్నదే నా తపన."రాజీనామా అనంతరం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కి విద్యాశాఖ అదనపు బాధ్యతలను అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**విద్యా రంగానికి పాఠం**

ధర్మేంద్ర ప్రధాన్ నిష్క్రమణతో విద్యార్థి సంఘాలు తమ సుదీర్ఘ పోరాటానికి ఊరట లభించినట్లు భావిస్తున్నప్పటికీ, విద్యా వ్యవస్థ ముందున్న అసలు సవాలు ఇంకా ముగియలేదు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల పారదర్శకతను పునరుద్ధరించడం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ యన్.టి.ఏ నిర్మాణంలో సమగ్ర సంస్కరణలు తీసుకురావడం, రాబోయే పరీక్షలను ఆన్‌లైన్ (జదీు) మోడ్‌లో సజావుగా నిర్వహించడమే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందున్న ప్రధాన అగ్నిపరీక్ష.

# ప్రజాస్వామ్యపు గీటు రాయి-ఓటు హక్కు ..!



ప్రజలే ప్రభువులు, ప్రజలే పాలకులు అనే పవిత్ర ప్రజాస్వామ్య పీఠానికి ప్రాణప్రదమైన పునాది ఓటు. అయిదేళ్ల కోసారి జరిగే ప్రజాస్వామ్య యజ్ఞానికి ఆహుతి ఈ ఓటు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. దానికి గుండెకాయ లాంటిది "ఓటు హక్కు". ఓటు అంటే కేవలం ఒక గుర్తు వేయడం కాదు. అది మన ఆలోచన, మన ఆశ, మన భవిష్యత్తు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మన చేతిలోకి వచ్చే ఈ అవకాశంతోనే మనం మన నాయకులను, మన ప్రభుత్వాన్ని, మన దేశపు దిశను నిర్ణయిస్తాం. "ఓటు వేయడం నా హక్కు, ఓటు వేయడం నా బాధ్యత" అనే స్పృహ ప్రతి పౌరుడికి ఉండాలి.

**ఓటు చరిత్ర ;**

ఓటింగ్ విధానం మానవ నాగరికతతో పాటే పుట్టింది. ప్రాచీన గ్రీస్ లోని ఏథెన్స్ లో ప్రజలంతా కలిసి చర్చించి నిర్ణయాలు తీసుకునేవారు. దాన్నే ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అన్నారు. ఇదేవిధంగా బ్రిటన్ మ్యాగ్నకార్టా, అమెరికా స్వతంత్ర ప్రకటన ద్వారా ఓటు చరిత్ర ప్రపంచమంతా వ్యాపించింది. భారతదేశంలో బ్రిటిష్ వారి కాలంలో ఓటు హక్కు చాలా పరిమితంగా ఉండేది. కేవలం భూస్వాములు, ధనవంతులకు మాత్రమే ఓటు ఉండేది. 1947 లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 1950 జనవరి 26 న మన రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. డా. బి.ఆర్. అంబేద్కర్ గారి నాయకత్వంలో "సార్వత్రిక వయోజన ఓటు హక్కు" ఇవ్వబడింది. అంటే కులం, మతం, లింగం, చదువు, డబ్బు తేడా లేకుండా 21 ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడికి ఓటు హక్కు వచ్చింది. 1988 లో చేసిన 61 వ రాజ్యాంగ సవరణ ద్వారా లో 18 ఏళ్లకు తగ్గించారు. ఇది 1989 మార్చి28 నుండి అమలు లోకి వచ్చింది. బ్యాలెట్ పేపర్ నుండి ఈవీఎం లకు, ఇప్పుడు ఎవ్యూ లతో కూడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ కు మారడం ద్వారా ఎన్నికలు మరింత నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరుగుతున్నాయి. ఓటు అనేది ఒక ఆయుధంలాంటిది . దాన్ని సరిగ్గా వాడితే సమాజం బాగుపడుతుంది. తప్పుగా వాడితే మొత్తం దేశమే నష్టపోతుంది.

**యువత బాధ్యత;**

నేడు చాలా మంది యువత "రాజకీయాలు మాకు అక్కర్లేదు" అంటారు. కానీ రాజకీయాలు మన జీవితంలోని ప్రతి అడుగులో ఉంటాయి. మనం తాగే నీరు, వెళ్లే రోడ్డు, చదివే బడి, వీటన్నిటి వెనుక ఒక ప్రభుత్వ నిర్ణయం ఉంటుంది. ఆ నిర్ణయం తీసుకునే వారిని మనమే ఎన్నుకుంటాం. కాబట్టి యువత కదిలి భవిత నెరిగి ఓటు వేయడం వల్ల ఈ దేశం అన్నింటా మేటిగా వెలుగొందుతుంది.

**ఓటు వేసేటప్పుడు మనం 3 ప్రశ్నలు వేసుకోవాలి:**

1. ఈ అభ్యర్థి నీతివంతుడా?
2. ప్రజాసేవ చేసే తత్వం ఉందా?

3. ప్రజా సమస్యలపై అవగాహన ఉందా?

డబ్బు, మద్యం, కులం, మతం, ఉచితహామీల కోసం ఓటు అమ్ముకోవడం అంటే మన భవిష్యత్తును మనమే తాకట్టు పెట్టడం.

**ఓటు ఉపయోగాలు**

ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయడం వల్ల చదువుకున్న, నిజాయితీ గల, ప్రజాసేవా తత్పరత ఉన్న నాయకులు ఎన్నికవుతారు. వారు ప్రజల కోసం పనిచేస్తారు. అందువల్ల గ్రామాలకు మంచి రోడ్లు, ప్రతి ఇంటికి తాగునీరు, 24 గంటల కరెంటు, మెరుగైన ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి సాధ్యమవుతుంది.

రైతు, కార్మిక, మహిళా సంక్షేమం, రైతులకు గిట్టుబాటు ధర, రుణమాఫీ, మహిళలకు రక్షణ, యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి.

అంతేగాక ప్రశ్నించే ప్రజలు ఉంటే నాయకులు బాధ్యతగా పనిచేస్తారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉంటుంది. సరయిన నేతలను ఎన్నుకోవటం ద్వారా ప్రపంచంలో భారతదేశం బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా నిలబడుతుంది.

**ఓటు వేయకపోతే నష్టాలు**

"నా ఒక్క ఓటుతో ఏమవుతుంది" ," ఓటింగ్ రోజు నాకు దొరికిన సెలవు దినం " అని భావిస్తే అన్ని సమస్యలకు ఆహ్వానం పలకటమే. ముఖ్యంగా స్వార్థ రాజకీయ నాయకుల ఆధిపత్యం పెరిగి మనం ఓటు వేయకపోతే డబ్బు, మద్యం పంచే, కుటిల రాజకీయాలు చేసే వారు గెలుస్తారు. గుంతల రోడ్లు, సరిగా రాని తాగునీరు, పాడైన ప్రభుత్వ బడులు, ఆసుపత్రుల్లో డాక్టర్లు లేకపోవడం లాంటి ప్రాథమిక వసతుల కొరత స్పష్టంగా కనబడుతుంది. అసమర్థ నాయకుడు ఎన్నికయితే ఆర్థిక పరమయిన అవగాహన లేక నిత్యావసర వస్తువుల ధరలు నింగికి చేరుతాయి. సామాన్యుడి జీవితం



భారమవుతుంది. ఇక విద్యా వ్యవస్థ గురించి చెప్పనవసరం లేదు. "సర్కారు బడులు ముందుకు సాగవు, ప్రైవేటు బడులలో చదువు "కొను" దుస్థితి వస్తుంది. పేదవాడి పిల్లలకు చదువు ఒక కల లాగా మిగులుతుంది.

అదేవిధంగా వ్యవసాయానికి సాయం ఎక్కడ దొరుకుతుంది?. రైతన్నల ప్రాణం చెట్టుకొనల ఊగులాడుతుంది. రుణాలు, గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల్లో కూరుకుపోతారు. అవకాశవాదులు వచ్చి అవినీతితో రాజ్యమేలుతారు. చట్టం చేతిలో ఉండదు.

ముగింపు

ఓటు అనేది కేవలం ఒక రోజు చేసే పని కాదు. అది మన 5 సంవత్సరాల మన జీవితాన్ని నిర్ణయించే భవిష్యత్తు . అన్ని భ్రమలను పక్కన పెట్టి ధైర్యంగా ఓటు వేయాలి. ఒక్క ఓటు తో పోయేదేముంది అని కాక ఒక్క ఓటుతోనే ప్రగతి సాధిద్దాం అని అందరికీ యువత స్ఫూర్తి దాయక మయి మన రాజ్యాంగ నిర్మాతల కలలను సాకారం చేసి దేశ అభివృద్ధి లో క్రియాశీలక పాత్ర వహించాలి.

చైతన్య దేశాయ్
DSTO, వనపర్తి

# రంగనాథ్ కు మద్దతుగా రేవంత్

హైదరాబాద్ నగర రూపురేఖలను మారుస్తామని.. చెరువులు, ఆక్రమణలను ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హైడ్రా ను తెరపైకి తెచ్చింది. అయితే ఇప్పుడిది రాజకీయంగా, న్యాయపరంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. హైడ్రాను సీఎం రేవంత్ రెడ్డి తన 'బ్రెయిన్ చైల్డ్'గా భావిస్తుంటారు. అందుకే హైడ్రా కమిషనర్‌గా సమర్థుడిగా పేరొందిన ఐపీఎస్ అధికారి రంగనాథ్‌ను నియమించి, అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు. అయితే, ఇటీవల హైకోర్టు రంగనాథ్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని, ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని ఆదేశించడంతో ఈ ఉదంతం ఒక్కసారిగా కీలక మలుపు తిరిగింది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడినట్లే కనిపించినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఈ అంశంలో అంగుళం కూడా వెనక్కి తగ్గడానికి సిద్ధంగా లేరు. ఎలాగైనా రంగనాథ్‌నే అదే పదవిలో కొనసాగించాలనే దిశగా కాంగ్రెస్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం రంగంలోకి దిగింది. అధికారుల నియామకం, బదిలీలు అనేది సంపూర్ణంగా ప్రభుత్వం పరిధిలోని అంశమని, ఇందులో కోర్టు జోక్యం సరికాదనే బలమైన వాదనను వినిపించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయ నిపుణులతో వరుస సమావేశాలు నిర్వహించి లీగల్ ఆప్షన్లను పరిశీలించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన నుంచి తిరిగి రాగానే దీనిపై తుది సమీక్ష నిర్వహించి, హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించేందుకు పక్కా ప్రణాళికలు రచిస్తున్నారు. కోర్టు ఆదేశాలపై స్టే తెచ్చుకోవడమే కాకుండా, రంగనాథ్ బాధ్యతలను యథాతథంగా కొనసాగించేలా న్యాయపోరాటం చేయాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది.రాజకీయ కోణంలో చూస్తే, హైడ్రా అనేది కేవలం ఒక ప్రభుత్వ విభాగానికో లేదా ఆక్రమణల తొలగింపుకో పరిమితమైన అంశం కాదు. ఇది రేవంత్ రెడ్డి పొలిటికల్ ఇమేజ్‌తో నేరుగా ముడిపడి ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి అత్యంత ఆవేశంగా, పట్టుదలతో ముందుకు తీసుకెళ్లిన ప్రాజెక్ట్ హైడ్రా. ఇప్పుడు కోర్టు ఉత్తర్వుల కారణంగా వెనకడుగు వేస్తే, అది ప్రతిపక్షాలైన బిఆర్ఎస్, బీజేపీలకు పెద్ద ఆయుధంగా మారుతుంది.



అధికారుల నియామకంలో కోర్టుల ఆదేశాలకు తలొగ్గితే, భవిష్యత్తులో పరిపాలనాపరమైన నిర్ణయాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. హైడ్రా లక్ష్యాలను నిర్భయంగా అమలు చేయడంలో రంగనాథ్ చూపిన చొరవ రేవంత్‌కు బాగా నచ్చింది. ఆయనను తొలగిస్తే పథకం వేగం మందగిస్తుందనేది సర్కార్ భయం.న్యాయస్థానాలు కోర్టు ఉత్తర్వులను గౌరవించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెబుతుంటే, ప్రభుత్వం మాత్రం తమ పరిపాలనాధికారాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తోంది. ఒకవైపు చట్టబద్ధత, కోర్టు ధిక్కరణ ఆరోపణలు, మరోవైపు రాజకీయ వ్యూహాలు, ప్రభుత్వ పట్టుదల.. ఈ రెండింటి నడుమ హైడ్రా వ్యవహారం ఇప్పుడు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.డివిజన్ బెంచ్‌లో ప్రభుత్వం వినిపించే వాదనలు ఎంతవరకు నిలబడతాయి? కోర్టు రంగనాథ్ నియామకంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అనేది వేచి చూడాలి.

# తెరపైకి జెన్జీ క్యాబినెట్.. అవకాశం తనకే అంటున్న అనిరుధ్ రెడ్డి



మహబూబ్ నగర్,జనసమయం;

తెలంగాణకాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణ, ప్రక్షాళన ఊహాగానాలతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కూడా రేసులోకి వచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, నూతనంగా విస్తరించే క్యాబినెట్‌లో తనలాంటి యువ ఎమ్మెల్యేలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పాలనలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు యువ రక్తానికి మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన అవసరం ఉందనే చర్చ క్షేత్రస్థాయిలో నడుస్తోందని గుర్తుచేశారు. బహుశా జెన్ జీ ఉద్యమాలు జరుగుతున్నాయి కాబట్టి.. తనను జెన్ జీ ఖాతాలో వేసుకోవాలని ఆయన చెబుతున్నట్లుగా ఉంది.ప్రజాకాంక్షలకు అనుగుణంగా నూతన మంత్రివర్గ ఏర్పాటు జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని అనిరుధ్ రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలతో మమేకమవుతూ, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే యువ నాయకులను మంత్రులుగా చూడాలని తమ నియోజకవర్గాల ప్రజలతో పాటు రాష్ట్ర యువత కోరుకుంటోందని స్పష్టం చేశారు. పాలనలో మరింత వేగం పెంచేందుకు, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు యువ నాయకత్వం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.మంత్రివర్గ పదవుల కేటాయింపు మరియు విస్తరణ అనేది పూర్తిగా కాంగ్రెస్ అధిష్టానం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలోని అంశమని ఆయన స్పష్టం చేశారు. పార్టీ విజయం కోసం, ప్రభుత్వం బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి మరియు ఏఐసీసీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, శాసనసభ్యుడిగా తాను దానికి సంపూర్ణంగా కట్టుబడి ఉంటానని తెలిపారు. అధిష్టానం ఇచ్చే ఏ బాధ్యతనైనా స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికే రెడ్డిసామాజికవర్గం నుంచి కోమటిరెడ్డి

రాజగోపాల్ రెడ్డితో మల్ రెడ్డి రంగారెడ్డి, బోధన్ సుదర్శన్ రెడ్డితో పాటు చాలా మంది రేసులో ఉన్నారు. కొత్తగా అనిరుధ్ రెడ్డి కూడా రేసులోకి వచ్చారు.పంచాయతీ ఎన్నికల్లో సొంత ఊరులోనూ పార్టీని గెలిపించలేకపోయిన అనిరుధ్ రెడ్డి.. పవన్ కల్యాణ్ పై విమర్శలు చేయడానికి.. ఆంధ్రా సెంటిమెంట్ రెచ్చగొట్టడానికి వివాదాస్పద కామెంట్లు చేయడంలో మాత్రం ఎప్పుడూ ముందుంటారు.

**21 ఏళ్లకే పోటీ,**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో సంచలనాత్మక ప్రతిపాదనతో జాతీయ స్థాయిలో సరికొత్త రాజకీయ చర్చకు తెరలేపారు. ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉన్న కనీస వయస్సు పరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నుంచి ఒక జాతీయ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆగస్టు మొదటి వారంలో తెలంగాణ శాసనసభ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదిస్తామని ప్రకటించారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి అడుగుపెట్టడం ద్వారా జెన్-జీ' యువత ఐటీ, విద్యాశాఖల మంత్రులుగా, సీఎంలుగా, చివరకు ప్రధానిగా దేశాన్ని సమర్థవంతంగా నడపగలరని రేవంత్ రెడ్డి అభిప్రాయం.21 ఏళ్లకే పోటీ చేసే అవకాశం ఇవ్వడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం.. చట్టసభల్లో యువతరానికి ప్రాతినిధ్యం పెరగడం. భారతదేశంలో జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువత ఆకాంక్షలకు, వారి సమస్యలకు తగ్గట్లు విధాన నిర్ణయాలు రూపుదిద్దుకోవడానికి ఇది దోహదపడుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , స్టార్టప్‌లు, గ్రీన్ ఎనర్జీ, గిగ్ ఎకానమీ వంటి ఆధునిక అంశాలపై 21-25 ఏళ్ల యువతకు ఉన్నంత స్పష్టమైన అవగాహన, డిజిటల్ విజన్ వయోవృద్ధులైన సాంప్రదాయ రాజకీయ నాయకులకు ఉండకపోవచ్చు. అంతేకాకుండా, 18 ఏళ్లకే ఓటు హక్కు, ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత, పెళ్లిళ్లకు చట్టబద్ధత ఉన్నప్పుడు.. తమ నియోజకవర్గాన్ని ఏలే నాయకుడిని ఎన్నుకునే అర్హత ఉన్న యువతకు నేరుగా చట్టసభల్లోకి వెళ్లే హక్కు ఎందుకు ఉండకూడదనే వాదన అత్యంత సమంజసంగా అనిపిస్తుంది.నాణేనికి మరోవైపు చూస్తే ఇందులో కొన్ని తీవ్రమైన ప్రతికూలతలు కూడా ఉన్నాయి. 21 ఏళ్ల వయస్సు అనేది శారీరకంగా, మానసికంగా ఎదుగుతున్న కాలం. చట్టసభల్లో కోట్లాది రూపాయల బడ్జెట్ నిర్ణయాలు, సంక్లిష్టమైన చట్టాల రూపకల్పన, అడ్మినిస్ట్రేటివ్ ఒత్తిడిని తట్టుకోవడానికి రాజకీయ పరిణతి , అనుభవం అత్యంత అవసరం. ఈ వయస్సులో భావోద్వేగ నిర్ణయాలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. మరో ముఖ్యాంశమేమిటంటే.. సాధారణ కుటుంబాల నుంచి వచ్చే 21 ఏళ్ల యువతకు ఎన్నికల ఖర్చులు, ప్రచారం తట్టుకోవడం అసాధ్యం. ఫలితంగా ఈ సడలింపు వల్ల నిజమైన సామాన్య యువత కంటే వంశపారంపర్య రాజకీయాలు మచేసే బడా నాయకుల పిల్లలు, వారసులు మరింత చిన్న వయస్సులోనే సులువుగా పదవులు ఆక్రమించేందుకు ఇది ఒక రెడ్ కార్పెట్ గా మారే ప్రమాదం ఉంది.ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. బ్రిటన్ , జర్మనీ, ఆస్ట్రేలియా వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో 18 లేదా 21 ఏళ్లకే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉంది. మన దేశంలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటికే 21 ఏళ్ల వయోపరిమితి అమల్లో ఉంది. స్థానిక సంస్థల స్థాయిలో విజయవంతమైన ఈ మోడల్‌ను చట్టసభలకు విస్తరించడం ఒక రకంగా ప్రజాస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అడుగు. అయితే, కేవలం వయస్సు తగ్గించడమే కాకుండా.. నేరమయ రాజకీయాలకు దూరంగా ఉండేలా, యువతలో సరైన నాయకత్వ లక్షణాలు, సమాజంపై అవగాహన పెంచేలా శిక్షణ ఇచ్చే వ్యవస్థలు కూడా ఏర్పడాల్సి ఉంది. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన ఈ పొలిటికల్ డిమాండ్ జాతీయ స్థాయిలో యువతను ఆకట్టుకోవడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీని జెన్-జీ ప్రతినిధి గా నిలబెట్టడానికి వేసిన పక్కా స్కెచ్‌గా కనిపిస్తోంది.

# ప్రభుత్వ స్థలాలను త్వరగా గుర్తించండి..!

## పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం



హైదరాబాద్ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించాలని అధికారులకు చెప్పారు. కోర్ అర్బన్ ఏరియా (క్యూర్) లో ఇందిరమ్మ ఇండ్లపై ముఖ్యమంత్రి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, , పొన్నం ప్రభాకర్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.పలు నియోజకవర్గాల్లో ఇప్పటికే గుర్తించిన స్థలాల గురించి అధికారులు ముఖ్యమంత్రి కి వివరించారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి గుర్తించిన నిరుపయోగ స్థలాలను తీసుకుని, ప్రత్యామ్నాయంగా సంబంధిత శాఖలకు వేరేచోట స్థలాన్ని కేటాయించాలని ఆదేశించారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేలా చూడాలని చెప్పారు. దీని వల్ల నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని తెలిపారు. క్యూర్ ఏరియాలో పలు నియోజకవర్గాల్లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ. 11 లక్షలు ఖర్చవుతుండగా, ప్రభుత్వం ఇందులో రూ. 5 లక్షల మేరకు సబ్సిడీని అందిస్తోంది. మిగిలిన రూ. 6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తోంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7, 680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్పురా, అంబర్పేట్, కూకట్పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనుంది. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతంచేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# నేర – ధన రాజకీయాలను నిలువరించాలి

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు ప్రజాస్వామ్యం నేర చరితుల మరియు ధన రాజకీయుల చేతుల్లో బంధీగా కునారిల్లుతూ 'ప్రమాద ప్రజాస్వామ్య సంకేతాల'తో కొట్టుమిట్టాడుతుంది. నేడు దేశంలో భూతద్దం పెట్టి వెతికినా స్వచ్ఛమైన రాజకీయాలు మచ్చుకైనా కనుచూపుమేరలో కూడా కనిపించని పరిస్థితులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రకంగా నేడు దేశంలో నీతివంతమైన రాజకీయాలకు ఏమాత్రం చోటు లేకుండా పోవడం నిజంగా విచారకరం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు అని అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ చాలా స్పష్టంగా నిర్వచించారు. కాని నేటి ప్రజాస్వామ్య భారతం అంతా మాఫియా మరియు మనీ విషపు కోరల్లో బంధీగా మారి అప్రజాస్వామికంగా రూపుదాల్చుకోవడం విచారకరం. నేడు దేశంలో ప్రజాస్వామిక రాజకీయాలు కనుమరుగుతూ క్రమంగా నేర రాజకీయాలు మరియు ధన రాజకీయాలుగా చలామణి కావడం తద్వారా ప్రజాస్వామ్య మనుగడకు అంతులేని నష్టాన్ని కలిగిస్తూనే ఉన్నాయి.

ఎన్నికలు – ప్రజాస్వామిక సంస్కరణలలో భాగంగా కృషిచేస్తున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) అనే సంస్థ దేశంలోని 28 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 31 మంది ముఖ్యమంత్రుల ఆస్తులు, క్రిమినల్ కేసులు, వయస్సు, విద్యార్హతలు మొదలగు అంశాలపై ఎన్నికల సమయాలలో ఆయా ముఖ్యమంత్రులు సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా ఇటీవల నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం నేర రాజకీయాలను పరిశీలిస్తే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యధికంగా 89 కేసులతో మొదటి స్థానంలోనూ మరియు 30 కోట్లకు పైగా ఆస్తులతో ఎనిమిదవ స్థానంలో నిలిచారు. అదేవిధంగా 29 కేసులతో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి రెండవ స్థానంలో నిలిచి ఉన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 19 కేసులతో ఆ తర్వాతి స్థానాలలో నిలిచి ఉన్నారు. 31 మంది ముఖ్యమంత్రులలో ఏకంగా 14 మంది ముఖ్యమంత్రులపై క్రిమినల్ కేసులు ఉండడం గమనార్హం. కేసులు నమోదు అయినంత మాత్రాన నేరం రుజువు అయినట్లుగా భావించకున్ననూ ఈ రకంగా క్రిమినల్ కేసులు నమోదు కావడం 'నేర రాజకీయాల పరాకాష్ట'ను చాలా స్పష్టంగా ఎత్తి చూపుతుంది. ఏది ఏమైననూ క్రిమినల్ కేసులు నమోదైనవారు ప్రజాప్రతినిధులుగా కొనసాగడం 'ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ'గా మిగిలిపోతుంది అని ఖచ్చితంగా చెప్పవచ్చు. నేడు దేశ రాజకీయాలలో ప్రజాప్రతినిధుల నేరాలు రోజురోజుకు పెరుగుతుండడం కడు విచారకరం. అందువల్ల ప్రజాస్వామ్యంలో నేరమయ రాజకీయాలకు ఏమాత్రం స్థానం కల్పించరాదు. నేరాలను నిలువరించే దిశలో ప్రభుత్వాలు తగిన విధంగా వ్యవహరించడం లేదు విమర్శలు తరచుగా వినిపిస్తూనే ఉన్నాయి. ఈ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) నివేదిక దేశంలోని 28 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 31 మంది ముఖ్యమంత్రుల మొత్తం ఆస్తుల విలువ 3660 కోట్లుగా వెల్లడించింది. కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ 1413 కోట్ల ఆస్తులు కలిగిఉండి దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా ప్రథమ స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 931 కోట్లతో రెండవ స్థానంలో, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ 648 కోట్లతో మూడవ స్థానంలో నిలిచి ఉన్నారు. ఈ రకంగా సంపన్న ముఖ్యమంత్రుల జాబితాలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు తొలి మూడు స్థానాలలో నిలిచి ఉన్నారు. అత్యల్ప ఆస్తులు ( 55 లక్షలు ) కలిగి ఉన్న ముఖ్యమంత్రులలో జమ్మూ – కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఉండడం గమనార్హం. నేడు భారతదేశ రాజకీయాలు ఓట్లు, నోట్లు, సీట్లు అనే విధంగా మారడం అసలు సిసలైన ప్రజాస్వామ్యాన్ని పాతాళంలోకి తొక్కి వేశాయి. చెమట చుక్కలు చిందించకుండా ప్రజల సొమ్ముని దోచుకుని రాత్రికిరాత్రే కోటీశ్వరులుగా ఎదిగే అవకాశాలు భారతదేశ రాజకీయాలు కల్పించడం కడు విచారకరం. ఈ నివేదికను చాలా సునిశితంగా పరిశీలిస్తే ఆయా పార్టీలు నేర మరియు ధన రాజకీయాలలో పాలుపంచుకుంటూ ప్రజాస్వామ్య పునాదులను సైతం పెకిలిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయి అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఈ రోజుల్లో కనీసం గ్రామ పంచాయితీ సర్పంచ్ గాను గెలవడానికి కూడా కోటి రూపాయల దాకా కూడా ఖర్చు చేస్తున్న హెచ్చు ఘటనలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి.

–జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

# ఇక మార్కెట్లో కొత్త నోట్లు ... చిరగవు, తడవవు కేంద్రం: గ్రీన్ సిగ్నల్




పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ కలిసి కొనసాగుతాయని కేంద్ర బ్యాంకు విశ్వసిస్తోంది. ప్లాస్టిక్‌ను పోలి ఉండే పాలిమర్ కరెన్సీ నోట్లు త్వరలో భారతదేశంలో చలామణిలోకి రావచ్చు..క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం రూ.10, రూ.20 డినామినేషన్లలో 10 కోట్ల పాలిమర్ కరెన్సీ నోట్లను జారీ చేయాలన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. భారతదేశంలో పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా ఇది మొదటి ప్రధాన అడుగుగా పరిగణించవచ్చు..లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్‌బిఐ ప్రారంభంలో ఈ నోట్లను పరిమిత స్థాయిలో జారీ చేస్తుందని తెలిపారు. భారతదేశంలోని విభిన్న వాతావరణ, వినియోగ పరిస్థితులలో వాటి మన్నికను, వినియోగాన్ని పరీక్షించడమే ఈ ప్రయోగం ఉద్దేశ్యం. ఈ ప్రయోగం విజయవంతమైతేనే, వాటిని భారీస్థాయిలో జారీ చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.పాలిమర్ నోట్లు ఎందుకు ప్రత్యేకమైనవి:సాధారణ కాగితపు నోట్ల కంటే పాలిమర్ నోట్లు బలంగా,ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని ఆర్‌బిఐ భావిస్తోంది. అవి అంత సులభంగా చిరగవు, అలాగే నీరు, మురికి పట్టవు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పాలిమర్ నోట్లు ఇప్పటికే వాడుకలో ఉన్నాయి. సాంప్రదాయ నోట్ల కంటే వీటి మన్నిక ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది ఆర్బీఐ. అందువల్ల నగదు ఇప్పటికీ విస్తృతంగా వాడుకలో ఉన్న భారతదేశం వంటి దేశాలలో ఈ నోట్లు మరింత ప్రభావవంతంగా నిరూపించుకోగలవు.కాగితపు నోట్లను నిలిపివేస్తారా?ప్రభుత్వం ఈ విషయంపై ఉన్న ఆందోళనలను తోసిపుచ్చింది. ప్రస్తుతానికి కాగితపు కరెన్సీని నిలిపివేసే ప్రతిపాదన ఏదీ లేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి స్పష్టంగా తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాగితపు కరెన్సీతో పాటు పాలిమర్ నోట్లు కూడా చలామణిలో కొనసాగుతాయి. దీని అర్థం ప్రజలు తమ వద్ద ఉన్న కాగితపు కరెన్సీని మార్చుకోవాల్సిన అవసరం ఉండదు.డిజిటల్ చెల్లింపులపై తక్షణ ప్రభావం ఉండదు:పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ కలిసి కొనసాగుతాయని కేంద్ర బ్యాంకు విశ్వసిస్తోంది.

# “ఒక డ్రోన్ కాదు... వందల డ్రోన్‌ల దాడినీ క్షణాల్లో తిప్పికొట్టే భారత స్వదేశీ రక్షణ కవచం.”

## స్వదేశీ వాహనాధారిత కౌంటర్–స్వార్మ్ డ్రోన్ వ్యవస్థను ఆవిష్కరించిన భారత్

న్యూఢిల్లీ: ఆధునిక యుద్ధాల్లో వేగంగా పెరుగుతున్న డ్రోన్ ముప్పును సమర్థంగా ఎదుర్కొనే దిశగా భారత్ మరో కీలక అడుగు వేసింది. శత్రువులు ఒకేసారి వందల సంఖ్యలో ప్రయోగించే స్వార్మ్ డ్రోన్‌లను గుర్తించి, క్షణాల్లో నిర్వీర్యం చేసే సామర్థ్యంతో రూపొందించిన “భార్గవాస్త్రం” (దీఫ్ట్రుతీస్త్రుఙఝుర్తీఖ) అనే స్వదేశీ వాహనాధారిత కౌంటర్–స్వార్మ్ డ్రోన్ వ్యవస్థను భారత్ ఆవిష్కరించింది. ఈ వ్యవస్థ భారత సైన్యానికి అత్యాధునిక రక్షణ కవచంగా నిలవనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డ్రోన్ యుద్ధం కొత్త సవాల్‌గా మారింది. రష్యా––ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా ఘర్షణల్లో డ్రోన్‌ల వినియోగం భారీగా పెరగడంతో, వాటిని అడ్డుకునే సాంకేతికత అవసరం మరింత స్పష్టమైంది. ఈ నేపథ్యంలో పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన భార్గవాస్త్రం భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సైనిక వాహనంపై అమర్చే ఈ మొబైల్ వ్యవస్థ అత్యాధునిక రాడార్‌లు, ఎలక్ట్రో–ఆప్టికల్ సెన్సర్ల సహాయంతో శత్రు డ్రోన్‌లను దూరం నుంచే గుర్తిస్తుంది. అనంతరం వాటి దిశ, వేగం, సంఖ్యను విశ్లేషించి, ప్రత్యేక కౌంటర్ ఆయుధాలతో గాల్లోనే ధ్వంసం చేస్తుంది. ఒకేసారి భారీ సంఖ్యలో వచ్చే డ్రోన్ గుంపులను ఎదుర్కొనే సామర్థ్యం ఈ వ్యవస్థ ప్రత్యేకత. సరిహద్దు ప్రాంతాలు, సైనిక స్థావరాలు, వైమానిక స్థావరాలు, కీలక రక్షణ కేంద్రాల భద్రతను మరింత బలోపేతం చేయడంలో భార్గవాస్త్రం కీలక పాత్ర పోషించనుంది. డ్రోన్ దాడులను ప్రారంభ దశలోనే




అడ్డుకోవడం ద్వారా సైనికుల ప్రాణనష్టం, వ్యూహాత్మక నష్టాలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి. ‘ఆత్మనిర్భర్ భారత్’ లక్ష్యానికి అనుగుణంగా భారత రక్షణ రంగం స్వదేశీ ఆయుధాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్న వేళ, భార్గవాస్త్రం మరో మైలురాయిగా నిలిచింది. క్షిపణులు, యుద్ధ విమానాలు, నౌకల తర్వాత ఇప్పుడు కౌంటర్–డ్రోన్ సాంకేతికతలోనూ భారత్ స్వయం సమృద్ధి దిశగా దూసుకెళ్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తు యుద్ధాల్లో డ్రోన్‌లే ప్రధాన ఆయుధాలుగా మారనున్న నేపథ్యంలో, వాటిని సమర్థంగా ఎదుర్కొనే భార్గవాస్త్రం భారత సైన్యానికి వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన ఆయుధ వ్యవస్థగా మారనుందని రక్షణ నిపుణులు పేర్కొంటున్నారు.

# డీఆర్‌డీఓ - ప్రైవేట్ పరిశ్రమల సమన్వయానికి ఇది ఓక చారిత్రక విజయం... దేశీయ టర్బోజెట్ ఇంజిన్ సిద్ధం!

## డీఆర్‌డీఓ స్వదేశీ సాంకేతికతతో తొలి ఎక్స్‌పెండబుల్ టర్బోజెట్ ఇంజిన్ అభివృద్ధి... ఆత్మనిర్భర్ భారత్‌కు మరో మైలురాయి






హైదరాబాద్,జనసమయం:
రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలనే భారత లక్ష్యానికి మరో గొప్ప విజయగాథ జత కలిసింది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలోనే తొలి ఎక్స్‌పెండబుల్ టర్బోజెట్ ఇంజిన్‌ను విజయవంతంగా అభివృద్ధి చేసింది. 350 కిలోగ్రాముల థ్రస్ట్ క్లాస్‌కు చెందిన ఈ ఇంజిన్ క్షిపణులు,మానవరహిత వైమానిక వాహనాల (యూఏవీలు)సామర్థ్యాన్ని మరింత పెంచే కీలక సాంకేతిక విజయంగా నిలిచింది. ఈ పరిణామం 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా భారత రక్షణ రంగం వేస్తున్న మరో బలమైన అడుగుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. బెంగళూరులోని డీఆర్‌డీఓ అనుబంధ సంస్థ గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ (GTRE) ఈ ఇంజిన్‌ను రూపకల్పన చేసింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఇంజినీరింగ్ సంస్థ ఆజాద్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీ భాగస్వామిగా తయారీ, అసెంబ్లీ బాధ్యతలను నిర్వహించింది. అత్యంత క్లిష్టమైన ఈ ప్రాజెక్టును కేవలం 24 నెలల్లోనే పూర్తి చేయడం విశేషం.జులై 22న నిర్వహించిన కార్యక్రమంలో ఆజాద్ ఇంజినీరింగ్ సీఈఓ రాకేష్ చోప్దార్ ఈ ఇంజిన్‌ను డీఆర్‌డీఓ ఏరోనాటికల్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కె. రాజలక్ష్మి మేనన్, జీటీఆర్ఈ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి. రమణమూర్తిలకు అధికారికంగా అందజేశారు. ఈ ఎక్స్‌పెండబుల్ టర్బోజెట్ ఇంజిన్ ప్రధానంగా నౌకా వ్యతిరేక క్షిపణులు, యాంటీ-డ్రోన్ వ్యవస్థలు, మానవరహిత వైమానిక వాహనాలు (ఉఏవీలు) వంటి ఆధునిక రక్షణ వ్యవస్థల్లో వినియోగించనున్నారు. స్వదేశీ ఇంజిన్ అందుబాటులోకి రావడంతో విదేశీ సాంకేతికతపై ఆధారపడాల్సిన అవసరం గణనీయంగా తగ్గనుంది. ఇది భవిష్యత్ రక్షణ వ్యవస్థల అభివృద్ధికి కీలక బలాన్ని అందించనుంది. జెట్ ఇంజిన్ సాంకేతికత ప్రపంచంలో అత్యంత సంక్లిష్టమైన ఇంజినీరింగ్ రంగాల్లో ఒకటి. ప్రస్తుతం ఈ సాంకేతికతపై పూర్తి స్థాయి పట్టు ఉన్న దేశాలు చాలా తక్కువ. అలాంటి సమయంలో భారత్ స్వదేశీ టర్బోజెట్ ఇంజిన్‌ను అభివృద్ధి చేయడం దేశ ఏరోస్పేస్ ప్రొపల్షన్ రంగానికి చారిత్రక విజయంగా నిలిచింది. ఇది రక్షణ రంగంలో భారత సామర్థ్యాన్ని అంతర్జాతీయ వేదికపై మరింత బలోపేతం చేయనుంది. ఈ విజయంపై డీఆర్‌డీఓ చైర్మన్, రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. జీటీఆర్ఈ, ఆజాద్ ఇంజినీరింగ్ బృందాలను అభినందిస్తూ, డీఆర్‌డీఓ-–ప్రైవేట్ పరిశ్రమల మధ్య సమన్వయంతో కూడిన భాగస్వామ్యం దేశ రక్షణ స్వావలంబనకు బలమైన పునాది వేస్తోందని పేర్కొన్నారు. దేశీయ టర్బోజెట్ ఇంజిన్ అభివృద్ధి కేవలం ఒక సాంకేతిక విజయం మాత్రమే కాదు; భారత రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించే ప్రయాణంలో ఒక చారిత్రక మైలురాయి. స్వదేశీ పరిశోధన, పరిశ్రమల సామర్థ్యం, ప్రభుత్వ దూరదృష్టి కలిసి పనిచేస్తే ప్రపంచ స్థాయి రక్షణ సాంకేతికతను భారత్ స్వయంగా అభివృద్ధి చేయగలదని ఈ విజయం మరోసారి నిరూపించింది.

# భారత రాజ్యాంగము

## ప్రస్తావన

భారతదేశ ప్రజలమగు మేము, భారతదేశమును సార్వభౌమ్య, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా (Sovereign Socialist Secular Democratic Republic) ?

సామాజిక, ఆర్థిక, రాజకీయ– న్యాయమును, (Social, Economic and Political Justice)

భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనా – స్వేచ్ఛను (Liberty of thought, expression, belief, faith and worship)

అంతస్తులోను, అవకాశములలోను – సమానత్వమును (Equality of Status and of opportunity) ?

వ్యక్తి గౌరవమును, (Dignity of the individual) జాత్యైక్యత మరియు అఖండతను (Unity and integrity of the Nation) చేకూర్చు ၊ సౌభ్రాతృత్వమును, (Fraternity) పెంపొందించుటకు, సత్యనిష్టా , (having solemnly resolved).


ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువదియారవ దినమున మా రాజ్యాంగ సభయందు ఇందుమూలముగా, ఈ రాజ్యాంగమును అంగీకరించి, అధిశాసనము చేసి (enact) మాకు మేము ఇచ్చుకొన్నవారము.

ళి1:13 జూఎ, 28/07/2026రి Editor: 86

**భారత రాజ్యంగము**

అన్ని ప్రాథమిక హక్కులు భారత పౌరులకు లభ్యము. అయితే పౌరులు కానివారికి కొన్ని ప్రాథమిక హక్కులు మాత్రమే లభిస్తాయి. ఈ ప్రాథమిక హక్కులు న్యాయస్థానాలలో అమలు

## భారత రాజ్యాంగం




పరచదగినవై వుంటాయి. ఒక ప్రాథమిక హక్కును ఏదేని శాసనము, ఆర్డినెన్సు, వాడుక, ఆచారము లేదా పరిపాలక ఉత్తరువు ద్వారా కుదించడానికి గాని, నవరించడానికి గాని, తీసి వేయడానికిగాని వీలు కాదు.

ఈ ప్రాథమిక హక్కులు ప్రజల సంక్షేమము కోసం అవసరమయినవి :

ప్రత్యుపాయము (Remedy) లేకుండా హక్కు నిష్ఫలము. (a right without a remedy is useless). కాబట్టి ప్రాథమిక హక్కుల ఉల్లంఘునను నివారించడానికి వలు ప్రత్యుపాయములను (తీవఎవఽఱవం) రాజ్యాంగములో పొందుపరచడం జరిగింది. ప్రభుత్వము ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినప్పుడు పౌరుడు 226 వ ఆర్టికల్ క్రింద హైకోర్టును. 32వ ఆర్టికల్ క్రింద సుప్రీమ్ కోర్టును ఆశ్రయించి పరిహారము కోరవచ్చును. రాజ్యాంగము ఈ రెండు కోర్టులకు (High Court/ Supreme Court).

(1) హెబియస్ కార్పస్ (బందీ ప్రత్యక్షీకరణ అధిలేఖ), చెరసాలలో ఉంచిన అధికారికి, లేదా అక్రమముగా బందించి ఉంచిన వ్యక్తికి తన స్వాధీనంలో ఉన్న ఖైదీని తెచ్చి చూపి, అతనిని నిర్బంధించిన కారణమును వ్యక్తపరచవలసిందిగా కోరుతూ హైకోర్టు/ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆజ్ఞా పత్రము.

(2) మాండమస్ --- ప్రధాన న్యాయస్థానం, తన క్రింది న్యాయస్థానానికి జారీ చేసే
ఆజ్ఞా పత్రం.

(3) ప్రొహిబిషన్ (ప్రతి నిషేధ అధిలేఖ) – అనగా ఒక దావా విచారణ జరిపే అధికారం దానికి లేదని క్రింది కోర్టును ఉన్నత న్యాయ స్థానం నిషేధిస్తూ చేసిన ఉత్తరువు.

(4) సెర్షియోరారీ, (ఉత్ప్రేరణ అధిలేఖ) – క్రింది కోర్టులోని వ్యాజ్యమును హైకోర్టుకు/సుప్రీంకోర్టుకు పంపమని చేసిన ఉత్తరువు.

(5) కోవారంట్ (Quo-warranto (అధికార వృచ్ఛ) --- ఒక వ్యక్తిని అతని అధికారానికి ఆధార వత్రాన్ని చూపించమని అడుగుతూ హైకోర్టు / సుప్రీంకోర్టు వారు వంపే తాఖీదు.

అనే ఈ అయిదు రకాల రిట్లను జారీ చేసే అధికారాన్ని రాజ్యాంగం హైకోర్టు/సుప్రీంకోర్టులకు సంక్రమింప జేసింది. అంత మాత్రాన ప్రాథమిక హక్కులు సంపూర్ణమైనవి కావు. అవి కొన్ని యుక్తమైన నిర్బంధనలకు (Reasonable restrictions) లోబడి ఉంటాయి. వ్యక్తిగత హక్కులకు సమానత్వమును తీసుకురావడానికి ఈ పరిమితులు ఉపయోగ పడును.

6. రాజ్య విధానపు ఆదేశిక సూత్రాలు : –భారత రాజ్యాంగములోని భాగము ×ు

రాజ్య విధానపు ఆదేశిక సూత్రాలను (Directive Principles of State Policy) గురించి వివరిస్తుంది. దేశ పరిపాలనలో ప్రభుత్వాలు సాధించవలసిన లక్ష్యాలు, ఉద్దేశాలను గురించి ఈ సూత్రాలు వివరిస్తున్నాయి. భావి ప్రభుత్వాలకు మార్గదర్శకత్వము నిమిత్తం మార్గదర్శక సూత్రాలు మరియు సూచనల రూపములో ఇవి జారీ చేయబడినవి. మార్గదర్శక సూత్రాలు న్యాయస్థానాల ద్వారా అమలుపరచదగినవై యుండవు. ఒక పౌరుడు ప్రాథమిక హక్కులు అమలు నిమిత్తం హైకోర్టుకు గాని సుప్రీమ్ కోర్టుకుగాని వెళ్ళవచ్చును

1:14 pm, 28/07/2026] Editor: \qT

దిగానేరాజ్యాంగాన్ని" మరింత బాగా అర్థం చేసుకోవడానికి బ్రిటిష్ పరిపాలనా భవిష్యత్తుకు వీలునామా కర్తలుగాను కాలంలోని రాజ్యాంగ పరిణామాలను గురించి తెలుసుకోవలసిన అవసరంవుంది.

భారత రాజ్యాంగంలోని ముఖ్యాంశాలు

## (Salient Features of the Indian Constitution)

భారత రాజ్యాంగంలో కొన్ని గమనించదగ్గ లక్షణాలు ఉన్నాయి. ఇవి ప్రపంచంలోని మరే ఇతర రాజ్యాంగంలోనూ కనిపించవు. భారత రాజ్యాంగం, ఇతర రాజ్యాంగాల నుండి అరువు తెచ్చుకొన్న రాజ్యాంగంగా పిలువబడినప్పటికీ, ఇతర రాజ్యాంగాలలోని మంచి అంశాలను సేకరించి, భారతీయ పరిస్థితుల కనుగుణంగా మార్చి మన రాజ్యాంగము తయారు చేసినందుకు రాజ్యాంగ నిర్మాతలను అభినందించాలి. మన రాజ్యాంగంలోని అనేక నిబంధనలు ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాల నుండి అరువు తెచ్చుకున్నవి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ శాసన సభ చర్చ సందర్భములో ఇలా అభిప్రాయపడ్డారు.

దము 2. అవి లేదా. వల్ల

"ప్రపంచ చరిత్రలో ఈ సమయములో రూపొందించబడిన రాజ్యాంగంలో క్రొత్త అంశము ఏదైనా ఉందా అని అడగవచ్చు. మొదటి వ్రాత రాజ్యాంగం రూపొందించి నేటికి ఒక వందకంటే ఎక్కువ సంవత్సరాలు గడిచాయి. ఈ సంప్రదాయాన్ని అనేక రాజ్యాలు పాటించి తమ తమ రాజ్యాంగాలను వ్రాతలోకి తెచ్చాయి. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని చూస్తే అనేక రాజ్యాంగాలలో ప్రధాన నిబంధనలు ఒకే విధంగా వున్నాయి. చేసిన క్రొత్త విషయమేమిటంటే మనము రూపొందించిన రాజ్యాంగంలో వివిధ రాజ్యాంగాలలోని లోపాలను సవరించి అవి మన దేశ అవసరాలకు అనుగుణంగా మార్చుకోగలిగాం."

విధ ను లు గరాజ్యాంగ శాసన సభ (Constitu-

ent Assembly)లోని కొంత మంది సభ్యులు రాజ్యాంగాన్ని విమర్శిస్తూ, ఇది పశ్చిమ దేశాల బానిసత్వానికి మారురూపంగా పేర్కొన్నారు. ఇది చాలాకాలం నిలువదని దేశ పరిస్థితులకు అనుగుణంగా లేదని విమర్శించారు. అయితే గత 55 సంవత్సరాలుగా ప్రతికూల పరిస్థితులున్నప్పటికీ మన రాజ్యాంగం కాలపరీక్షకు నిలబడింది. మన రాజ్యాంగంలో ఇండియా ప్రభుత్వ చట్టము, 1935 లోని అనేక అంశాలు యధాతథంగా చేర్చబడినాయి.

[1:15 pm, 28/07/2026] Editor: 84

భారత రాజ్యంగము

1. మనది సుదీర్ఘ రాజ్యాంగము :- మన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే, వ్రాత రాజ్యాంగాలలో పెద్దది, దీనిని ప్రవేశపెట్టే నాటికే ఇందులో 22 భాగాలుగా విభజించబడి, 395 ఆర్థికల్సు, 9 షెడ్యూళ్ళు వున్నాయి. అనేక కారణములచే 2006 సం॥ ఆగష్టు 15వ తేదీ నాటికి ఈ రాజ్యాంగంలో 444 ఆర్టికల్సు, 12 షెడ్యూళ్లు, వున్నాయి. ఇంతవరకు, అనగా 2006 సం ఆగష్టు 15వ తేదికి సుమారు 94 సార్లు భారత రాజ్యాంగము సవరించబడినది.

(1) రాజ్యాంగ రూపకర్తలు ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాలను కూలంకషంగా అధ్యయనము చేసిన తరువాత రూపొందించారు. ఇందులో తప్పులు, లోపాలు, పొరపాట్లు (Pitfalls or loop holes, or defects) రాకుండా ఉండుట కోసం. ఇతర రాజ్యాంగాలలోని అత్యుత్తమ నిబంధనలను ఇందులో చేర్చారు. ఆ ప్రకారం అమెరికన్ రాజ్యాంగము మాదిరిగానే ప్రాథమిక హక్కుల అధ్యాయం, ఐర్లాండు రాజ్యాంగాన్ని అనుసరించి, రాజ్య విధాన ఆదేశిక (Directive Principles of State Policy) Policy) జర్మన్ రిపబ్లికు మరియు ఇండియా ప్రభుత్వ చట్టము 1935 ననుసరించి, ఎమర్జెన్సీ నిబంధనలు, బ్రిటిషు శాసనములను అనుసరించి పార్లమెంటరీ నమూనా ప్రభుత్వము (Parliamentary form of Government) ఇందులో చేర్చడం జరిగింది. బ్రిటన్ కు ప్రత్యేకించి "వ్రాతపూర్వక రాజ్యాంగము" లేదు.

(ఆఅ) అమెరికన్ రాజ్యాంగము చాలా చిన్నది. ప్రపంచంలో అత్యుత్తమమైనది. ఇందులో పరిపాలనకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలు (Fundamental Principles) మాత్రమే వున్నాయి. కాగా మన రాజ్యాంగములో, ప్రభుత్వ నిర్మాణము, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివరాలు 2. (Structure and details of both Central and State Governments)

(iii) భారతదేశం సువిశాలమై, భిన్నత్వముతో కూడి వుండడం వల్ల మన దేశములో వివిధ భాషలు, షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు వంటి అనేక సమస్యలు వున్నాయి. కనుక ఈ సమస్యలను తీర్చడానికి ప్రత్యేక నిబంధనలు అవసరమయ్యాయి.

(iv) రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు విస్తృతంగా చర్చించబడ్డాయి. రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులు, శాసనిక హక్కులు ఇతర రాజ్యాంగాలలో పొందుపరచబడిన హక్కుల కంటే చాలా విస్తృతమైనవి. ఆదేశిక సూత్రాలు శాసన రీత్యా అమలుపరచదగినవి కానప్పటికీ, భావి ప్రభుత్వాలు వాటి గొప్పదనాన్ని గుర్తించి అమలు పరచేలా చేయడానికి వీలుగా రాజ్యాంగంలోని నాల్గవ భాగములో చేర్చబడి వున్నాయి.

(v) భారత రాజ్యాంగములో, శాసన నిర్మాణ, పరిపాలన, ఆర్థిక సంబంధాలు (Legislative, Administrative and Financial relations) , ఉండాలో, ఆ నిబంధనలను విస్తృతంగా వివరించబడినవి.

(vi) రాజ్యాంగం, న్యాయ పాలన, ప్రభుత్వ సర్వీసులు, పబ్లిక్ సర్వీసు కమీషన్లు, ఎన్నికల కమీషను, ఎన్నికలు మొదలగు వాటిని సవివరంగా చర్చించినది.

2. పార్లమెంటరీ నమూనా ప్రభుత్వము (Parliamentary form of Government) :-భారతదేశము, రాష్ట్రపతి

అధిపతిగా వుండే పార్లమెంటరీ నమూనా ప్రభుత్వమును ఎంపిక చేసుకొన్నది. దీనికి, "భారతదేశపు రాష్ట్రపతి" నామమాత్రపు అధిపతిగా ఉంటారు. ఈ విషయములో, రాజ్యాంగ నిర్మాతలు బ్రిటిష పద్ధతిని అవలంభించారు. ఇటువంటి ప్రభుత్వంలో వాస్తవ అధికారాలు, ప్రధాన మంత్రి వద్దే ఉంటాయి.

ప్రధాన మంత్రి, మంత్రి మండలికి అధిపతిగా ఉంటారు. ఆయన, మరియు ఆయన మంత్రి మండలి, ఉమ్మడిగా క్రింద సభకు అనగా లోకసభకు బాధ్యత వహించెదరు. 18 సంవత్సరాలు నిండిన భారత పౌరులు లోక్ సభకు తమ ప్రతినిధులను 5 సంవత్సరముల కొకసారి ఎన్నుకొంటారు.

అదే విధముగా రాష్ట్రానికి గవర్నరు అధిపతిగా వుంటారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రి మండలి రాష్ట్ర శాసన సభకు బాధ్యత వహిస్తుంది. రాష్ట్ర పౌరులు తమ ప్రతినిధులను 5 సంవత్సరములకు ఒకసారి ఎన్నుకుంటారు. భారత రాష్ట్రపతి మరియు రాష్ట్రాల గవర్నర్లు మంత్రి మండలి సలహాపై తమ తమ అధికారాలను వినియోగిస్తారు.

3. రాజ్యాంగ అవతారిక (Preamble) :-భారత రాజ్యాంగములోని అవతారిక భారతదేశము, సార్వభౌమ్య, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రరాజ్యముగా ఉండాలని నిబంధిస్తుంది. భారత ప్రభుత్వము భారత ప్రజలచేత ఎంపిక చేయబడి ప్రజల పేరుపై పాలింపబడుచున్నది. ఇందులోని 'సార్వభౌమ్య' అను పదము ద్వారా భారతదేశము ఇంకెంత మాత్రము విదేశాలకు సామంత రాజ్యము కాదని అది 'సర్వసత్తాక రాజ్యమ'ని సూచిస్తున్నది. "అవతారిక"నే "ప్రస్థావన" అని కూడా అందురు.

4. రాజ్యాంగం ధృఢత్వంతో మరియు సరళతతో కూడిన విలక్షణమైన కలయిక (Unique blend of rigidity and flexibility) :- భారత రాజ్యాంగము ధృఢత్వము మరియు సరళత్వంతో కూడిన విలక్షణ కలయిక గల రాజ్యాంగముగా చెపుతుంటారు. ఈ లక్షణం రాజ్యాంగమునకు చేసే సవరణ ప్రక్రియకు సంబంధించినది. 'సర్ ఐవర్ జెన్నింగ్స్, అను ప్రఖ్యాత రాజకీయ నిపుణుడు మన రాజ్యాంగమును ధృఢత్వంతో (Rigid Constitution) కూడిన రాజ్యాంగముగా అభివర్ణించారు. ఎందుకంటే మన రాజ్యాంగమునకు సవరణ చేసే ప్రక్రియ సంక్లిష్టతతోనూ, ఇబ్బందీ తోనూ కూడి వుంది. రాజ్యాంగము ధృఢత్వంతో కూడింది అంటే తన ఏవేని నిబంధనలను సవరించడానికి, ప్రత్యేక కార్యవిధానమును కోరుతుంది. అయితే సరళత్వముతో కూడియున్న రాజ్యాంగము అంటే ఒక సవరణ చేయడానికి శాసన సభలో సాధారణ మెజారిటీ కోరుతుంది. అయితే, భారత రాజ్యాంగము ధృఢత్వము, మరియు సరళత లక్షణాలతో (A unique blend of rigidity and flexibility) కూడిన నిబంధనలతో విలక్షణమైన కలయికగా చెప్పవచ్చును. ఎందుకంటే రాజ్యాంగములోని కొన్ని నిబంధనలను సవరించడానికి మాత్రమే సగము రాష్ట్ర శాసనసభల సమ్మతి కోరగా, మిగతా నిబంధనలను సవరించటానికి పార్లమెంటులో ప్రత్యేక మెజారిటీ చాలు. ప్రతి సభలో హాజరయి ఓటు వేయు సభ్యులతో మూడింట రెండు వంతులకు తక్కువ కాని మెజారిటీ సభ్యులు సవరణ తీర్మానము ఆమోదించాలి. కాగా కొన్ని నిబంధనలను సవరించాలంటే సాధారణ చట్టాన్ని ఆమోదించడానికి ఎంత మెజారిటీ కావాలో అంత మెజారిటీ చాలు. అయితే ఈ మార్పులను రాజ్యాంగ సవరణలుగా భావించరాదు. ఈ కారణము వలన భారత రాజ్యాంగము ధృఢత్వము మరియు సరళత లక్షణాలతో కూడిన విలక్షణ కలయికగా (a unique blend) పరిగణించవచ్చును.

5. రాజ్యాంగం 3వ భాగము ప్రాథమిక హక్కులను గురించి వివరించుట : రాజ్యాంగము యొక్క 3వ భాగము ద్వారా ప్రాథమిక హక్కులకు గ్యారంటీ ఇవ్వబడినది.

# లాస్ట్ ఏంజెల్స్

## సాహిత్యం



పాలే కాదు కొన్ని చోట్ల పాపాలు కూడా తెలుపే కాకుంటే
కాసింత కన్నీళ్ళ కల్తీ
గాజుకళ్ళ రాజహంసల్లారా నీళ్ళ శాతం కాదు కన్నీళ్ళ వర్ణం చెప్పండి తుళ్ళిన స్వర్గం నుంచి జారిపడ్డ దేవ దూతలు మీరు.

జలక్రీడలప్పుడు సముద్రాల్ని చప్పరించే వుంటారు. కన్నీళ్ళ రుచి చెప్పండి దేవుడి గాఢాలింగనంలో మీకు చెమట్లు పోసే వుంటాయి కన్నీళ్ళ వాసన చెప్పండి

కారుమబ్బులాంటి నేను మాత్రం కన్నీళ్ళ స్పర్శ గురించి కుండపోతగా వర్షించి చెబుతాను.
మల్లెపువ్వులే కాదు

చేతి తొడుగులు కూడా తెలుపే కాకుంటే కాసిన్ని నెత్తుటి మరకలు
చేతులు కడుక్కున్న చక్రవర్తుల్లారా
ముళ్ళకిరీటాలు పెట్టే ముందు
చిటికెడు నల్లరక్తాన్ని చూపించండి

ఆదిమ వనంలో విహరించిన నాగరాజులు మీరు
మనిషి గాయపడ్డ చోట మట్టి కరిచే వుంటారు

ఒలికిన రక్తపు రుచి చెప్పండి.

వీరుడి వీపు మీద మీరు కొరడాలై ముద్దాడినప్పుడు రక్తపువాసన చెప్పండి
మంచిగంధపు చెట్లు మూర్ఛిల్లి వుంటాయి
శిలువను సింహాసనంలా అధిష్ఠించిన
నన్ను మాత్రం

రక్తస్పర్శ ఏదంటే
వేలుపెట్టమని నా అరచేతి గాయాలను చూపుతాను.
ఏడురంగులే కాదు
చతుర్వర్ణాలు కలిపినా తెలుపే

కాకుంటే నల్లగా కాస్త అయిదోతనం

అంగరాజ్య భిక్షతో
అగ్రవర్ణులైన అపర శూద్రులారా రాజకీయపు రంగు చెప్పండి
దేవుడి కాళ్ళలోంచి భుజాల వరకూ ఎగబాకిన ధమనులు మీరు మనుధర్మాన్ని మనీపర్సులో ముగ్గబెట్టే వుంటారు రాజకీయపు రుచి చెప్పండి.

పసర్లెక్కిన ఊర చెరువులో బింబానికి ప్రతిబింబం సాక్ష్యం కాదు రాజకీయపు వాసన చెప్పండి

మనిషినే కాదన్న నన్ను రాజకీయ స్పర్శగురించి అడిగితే చర్మం వలిచి సోదాహరణంగా చెబుతాను.
(అమెరికన్ బ్లాక్స్ ఆగ్రహజ్వాలలకు స్వదేశీ ఆజ్యమిది)

# ఒక్క మెతుకు కోసం

వినపడనివెన్నో?
కిటకిట తలుపుల
నిశ్శబ్ద కలహాలు
కనపడనివెన్నో?
రెప్పమీద రెప్పపడ్డప్పటి
చూపుల అంతరాయాలు
బోధపడనివెన్నో?

ఆడచెరల మీది అయిదు మగ వేలి ముద్రలు పక్షులు గూటికి చేరిన వేళ అరచెయ్యి అయిదు వేళ్ళుగా విడిపోవడమే కాపురానికిప్పటి నిర్వచనంభూమి తన చుట్టూ తాను తిరుగుతూ కష్టజీవి చుట్టూ తిరగడానికి ఒక సారా సంచి చాలుకళ్ళు తిరిగిన ప్రతిగ్రహమూ భళ్ళుమని వేడిని కక్కలేదు తాపాన్నీ, ప్రతాపాన్నీపెళ్ళామనే బుల్లి ఉపగ్రహం మీద చూపి తేరుకుంటుంది. భూమాతలాంటి ఆమె తడి బుగ్గల్ని చూసి దయదలిచిన రాత్రిళ్ళు తెల్లవారకుండానే తూర్పుకు తిరిగిపోతాయి.

చిరుగాలికి సైతం కదలిపోయి మబ్బు సంచుల్ని వొంపుకున్న నీలాకాశాన్ని చూసినప్పుడెల్లా ఒక్క సారా గ్లాసునైనా బోర్లించాలన్న తపన. కష్టజీవి తన చుట్టూ తాను తిరుగుతూ భూమి చుట్టూ తిరగడానికి ఒక రోజు ఉపవాసం చాలు కడుపు మండిన ప్రతి ఉపగ్రహమూ ఒక్కసారిగా భస్మం కాలేదు ఆకలినీ,

అగ్నినీ పంచుకునే ఆడగ్రహం మీద సోలిపోయి తెప్పరిల్లుతుందిరెక్కల్ని తెగ్గోసి ఎగరమంటున్న కిరాతక చర్యల్ని చూసి గుండె చెదరిన పగళ్ళు ఫ్యాక్టరీ సైరన్లు లేకుండానే పశ్చిమాన కుంగిపోతాయి

పింగాణీ కంచంలా పైన చంద్రుడు డొక్కాడని చుక్కలకు ఆశలు రేకెత్తిస్తున్నప్పుడు చచ్చేముందు ఒక అన్నం గిన్నెనయినా
కడిగి పెట్టాలని నేల తల్లుల కోరిక
ల్లింగ నా
వినపడుతున్నవెన్నో?
పరిశ్రమ తలుపుల తటపటాయింపులు కనపడుతున్న వెన్నో?

## Advertisment Tariff

| | | |
|---|---|---|
| కలర్ ఫుల్ పేజీ (బ్యాక్) | : | రూ.50,000/- |
| కలర్ ఆఫ్ పేజీ (బ్యాక్) | : | రూ.30,000/- |
| కలర్ క్వాటర్ పేజీ (బ్యాక్) | : | రూ. 20,000/- |

## బ్లాక్ & వైట్

| | | |
|---|---|---|
| ఫుల్ పేజీ | : | రూ.30,000/- |
| ఆఫ్ పేజీ | : | రూ. 20,000/- |
| క్వాటర్ పేజీ (బ్యాక్) | : | రూ. 10,000/- |

**Cell : 9381205266
8977022449**

## విలేకరులు కావలెను

తెలంగాణ వ్యాప్తంగా మీ ముందుకు వస్తున్న
**జన సమయం**
పక్షపత్రికకు
తెలంగాణలోని అన్ని నియోజక వర్గాల నుండి
**విలేకరులు కావలెను**
ఆసక్తి కలిగినవారు సంప్రదించండి

**సెల్ : 9381205266
8977022449**

# అమృతం లాంటి తేనె..

## ఆరోగ్యం, సౌందర్యం పొందే అద్భుత రహస్యాలు!

ఆరోగ్యం



ప్రకృతి మనకు ఇచ్చిన అత్యంత విలువైన కానుకల్లో తేనె ఒకటి. ఆయుర్వేదం నుండి ఆధునిక వైద్య శాస్త్రం వరకు తేనెను ఒక అద్భుతమైన ఔషధంగా గుర్తిస్తాయి. రోజువారీ జీవితంలో తేనెను సరైన రీతిలో తీసుకోవడం వల్ల పొందే ముఖ్యమైన ఆరోగ్య, సౌందర్య ప్రయోజనాలు ఇవే:

**తేనె వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు.**

1. రోగనిరోధక శక్తి పెంపు

తేనెలో సమృద్ధిగా ఉండే యాంటీఆక్సిడెంట్లు, బాక్టీరియా నిరోధక గుణాలు శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని వేగంగా పెంచుతాయి. ప్రతిరోజూ ఉదయాన్నే ఒక స్పూన్ తేనె తీసుకోవడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉంటుంది.

2. బరువు తగ్గడానికి అద్భుతమైన మార్గం

గోరువెచ్చని నీరు ං నిమ్మరసం ං తేనె: ఉదయాన్నే పరిగడుపున ఈ మిశ్రమాన్ని తాగితే శరీరంలోని అనవసర కొవ్వు కరిగిపోతుంది.

జీర్ణక్రియ సమర్థవంతంగా పనిచేసి మెటబాలిజం పెరుగుతుంది.

3. దగ్గు, గొంతు నొప్పికి తక్షణ ఉపశమనం

గొంతులో మంట, పొడిదగ్గు ఉన్నప్పుడు తేనె సహజమైన సిరప్‌లా పనిచేస్తుంది.

1 స్పూన్ తేనెలో చిటికెడు మిరియాల పొడి లేదా అల్లం రసం కలిపి తీసుకుంటే గొంతు కిచ్ కిచ్, జలుబు త్వరగా తగ్గుతాయి.

4. చర్మ సౌందర్యం, మెరుపు కోసం

మాశ్చరైజర్: తేనె చర్మానికి సహజమైన తేమను అందిస్తుంది.

ముడతలు, పింపుల్స్ నివారణ: తేనెలో ఉండే యాంటీ బాక్టీరియల్ గుణాలు ముఖంపై వచ్చే పింపుల్స్‌ను తగ్గించి చర్మాన్ని కోమలంగా, కాంతివంతంగా మారుస్తాయి.

5. మెరుగైన జీర్ణ వ్యవస్థ

తేనె కడుపులో ఉండే మంచి బాక్టీరియాను పెంపొందిస్తుంది. అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలతో బాధపడేవారు క్రమం తప్పకుండా తేనెను ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది.

తేనె రోజువారీ ఉపయోగాలు – పట్టిక

| సమయం / సందర్భం | ఎలా ఉపయోగించాలి? | ప్రయోజనం |
|---|---|---|
| ఉదయం పరిగడుపున | గోరువెచ్చని నీటిలో తేనె ං నిమ్మరసం | బరువు తగ్గుదల, టాక్సిన్ల తొలగింపు |
| రాత్రి పడుకునే ముందు | పాలలో ఒక స్పూన్ తేనె | ప్రశాంతమైన నిద్ర, మానసిక ఒత్తిడి తగ్గుదల |
| చర్మ సంరక్షణకు | ఫేస్ ప్యాక్‌లలో తేనె | చర్మానికి సహజ గ్లో, తేమ |

# వెల్లుల్లితో ఆరోగ్య విప్లవం: చిన్న రెబ్బ.. అపారమైన లాభాలు..!



మన వంటింట్లో సువాసన కోసం వాడే వెల్లుల్లి కేవలం రుచికి మాత్రమే కాదు, అద్భుతమైన ఔషధ గుణాలకు నిలయం. ప్రాచీన కాలం నుండి ఆయుర్వేదంలో వెల్లుల్లిని ఒక దివ్యౌషధంగా ఉపయోగిస్తున్నారు. ప్రతిరోజూ పరగడుపున లేదా వంటల్లో సరైన మోతాదులో వెల్లుల్లి తీసుకోవడం వల్ల కలిగే ఆశ్చర్యకరమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇవే:

వెల్లుల్లితో గుండె ఆరోగ్యం, కొలెస్ట్రాల్ నివారణ.

1. గుండె ఆరోగ్యం ఉ కొలెస్ట్రాల్ నివారణ

వెల్లుల్లిలో ఉండే 'అల్లిసిన్' అనే సమ్మేళనం శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను (ాణూ) తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా చూసి, గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది.

2. రక్తపోటు నియంత్రణ

అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారికి వెల్లుల్లి ఒక సహజ నివారిణి. ఇది రక్తనాళాలను విస్తరించి, రక్త ప్రసరణ సాఫీగా జరిగేలా సహాయపడుతుంది.

3. శక్తివంతమైన ఇమ్యూనిటీ బూస్టర్

వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీబాక్టీరియల్ మరియు యాంటీవైరల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి.

వర్షాకాలం, చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, గొంతు ఇన్ఫెక్షన్ల నుండి తక్షణ ఉపశమనం లభిస్తుంది.

4. కీళ్ల నొప్పులు, వాపుల ఉపశమనం

వయసు పైబడటం వల్ల వచ్చే మోకాళ్ల నొప్పులు, కీళ్ల వాతానికి వెల్లుల్లి నూనెతో మర్దన చేయడం లేదా ప్రతిరోజూ వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మంచి ఉపశమనం లభిస్తుంది.

5. జీర్ణక్రియ ఉ బరువు నియంత్రణ

వెల్లుల్లి కడుపులోని హానికర బాక్టీరియాను అంతం చేసి జీర్ణశక్తిని పెంచుతుంది. శరీరంలోని అదనపు కొవ్వును కరిగించి మెటబాలిజాన్ని వేగవంతం చేస్తుంది.

వెల్లుల్లిని ఎలా ఉపయోగిస్తే ఎక్కువ ప్రయోజనం?

పద్ధతి తీసుకోవాల్సిన విధానం కలిగే ముఖ్య ఫలితం

పరగడుపున ) ఉదయాన్నే 1-2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను దంచి నీటితో మింగాలి గుండె ఆరోగ్యం, బిపి నియంత్రణ, బరువు తగ్గదల

తేనెతో కలిపి దంచిన వెల్లుల్లిపై కొద్దిగా తేనె వేసి తీసుకోవాలి రోగనిరోధక శక్తి పెరుగుదల, ఇన్ఫెక్షన్ల నివారణ

వంటకాల్లో తాలింపులో లేదా సూప్‌లలో దంచిన వెల్లుల్లి వాడాలి మెరుగైన జీర్ణశక్తి, వంటకాలకు అద్భుత రుచి

చిన్న చిట్కా: పచ్చి వెల్లుల్లి తిన్న తర్వాత వచ్చే వాసన తగ్గడానికి కొద్దిగా పుదీనా ఆకులు నమలడం లేదా ఒక గ్లాసు పాలు తాగడం మంచిది.

వెల్లుల్లి ఉపయోగాలు ఇంకా లోతుగా తెలుసుకోవాలనుకుంటున్నారా?

వెల్లుల్లి వల్ల కలిగే పార్శ్వ ప్రభావాలు (ాఱసవ జుటటవమ్ం) ఏమిటి?

వెల్లుల్లి నూనె ఇంట్లోనే ఎలా తయారు చేయాలి?

# ప్రపంచ క్రికెట్‌లో 15 ఏళ్ల కుర్రాడి విధ్వంసం..

## క్రీడలు

అంతర్జాతీయ క్రికెట్ రంగాన ఒక కొత్త శకం ప్రారంభమైంది. వయసు కేవలం 15 ఏళ్ళు... కానీ బ్యాట్ పడితే మైదానంలో ప్రత్యర్థి బౌలర్లకు పీడకలలు మిగిల్చే రేంజ్ హిట్టింగ్! బిహార్‌కు చెందిన భారత యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తాజాగా ఐసీసీ ప్రకటించి T20I బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 230 స్థానాలు ఎగబాకి 48వ స్థానానికి చేరుకొని సరికొత్త చరిత్ర సృష్టించాడు.ఒకే ఒక్క సిరీస్‌తో ప్రపంచ క్రికెట్ దృష్టిని తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడి ర్యాంకింగ్స్ సంచలనం, మైలురాళ్లపై ప్రత్యేక 230 స్థానాల జంప్.. ఐసీసీ ర్యాంకింగ్స్ లీప్!ఐసీసీ విడుదల చేసిన తాజా టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో వైభవ్ దూకుడు స్పష్టంగా కనిపించింది: భారీ లీప్: మునుపటి స్థానం నుండి ఏకంగా 230 మెట్లు పైకి ఎగబాకి ప్రపంచంలో 48వ ర్యాంక్ (536 రేటింగ్ పాయింట్లు) సాధించాడు. అతి పిన్న వయస్కుడు: ఐసీసీ పురుషుల T20I బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్-50 లోకి ప్రవేశించిన అత్యంత పిన్న వయస్కుడిగా (15 ఏళ్ల 120 రోజులు) చరిత్ర పుటల్లోకి ఎక్కాడు.

**జింబాబ్వే పర్యటన: విధ్వంసానికి వేదిక!**

అవెవంశీటఱఅఎఱు.ఱఅఎఱుఖ్అవెవం.ఎశీవ

ఇటీవల ముగిసిన భారత్ - జింబాబ్వే 3-0 టీ20ఐ సిరీస్‌లో వైభవ్ చూపిన బ్యాటింగ్ ప్రదర్శనే ఈ ర్యాంకింగ్స్ జంప్‌నకు ప్రధాన కారణం: మొదటి టీ20: కేవలం 19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 50 పరుగులు సాధించి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత పిన్న వయసులో (15ఏ 118ఏ) హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. మూడో టీ20: నిర్ణయాత్మక మ్యాచ్‌లో 49 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 81 పరుగులు చేసి కెరీర్ బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. సిరీస్ ప్రదర్శన: మొత్తం 3 మ్యాచ్‌ల్లో 50.33 సగటుతో 151 పరుగులు చేసి, 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును గెలుచుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా




నిలిచాడు.వైభవ్ సాధించిన అరుదైన రికార్డుల జాబితా రికార్డు వివరాలు ఘనత / గణాంకాలు తొలి అంతర్జాతీయ మ్యాచ్ సచిన్ టెండూల్కర్ రికార్డు బద్దలు కొడుతూ భారత్ తరఫున ఆడిన అత్యంత పిన్న వయస్కుడు (15 ఏళ్ల 99 రోజులు).అంతర్జాతీయ హాఫ్ సెంచరీ పురుషుల అంతర్జాతీయ క్రికెట్‌లో అతి పిన్న వయసులో 50ం స్కోరు చేసిన రికార్డు. T20I ర్యాంకింగ్స్ టాప్ - 50 లోకి ప్రవేశించిన తొలి 15 ఏళ్ల క్రికెటర్ (48వ ర్యాంక్). ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అంతర్జాతీయ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ సాధించిన యంగెస్ట్ ప్లేయర్.మాజీల ప్రశంసలు: "2027 వన్డే వరల్డ్ కప్‌లో ఆడించాలి!"

వైభవ్ సూర్యవంశీ సాధిస్తున్న అద్భుతాలను చూసి భారత క్రికెట్ దిగ్గజాలు మురిసిపోతున్నారు. మాజీ వికెట్ కీపర్ ఫరూక్ ఇంజనీర్ స్పందిస్తూ... "వైభవ్ భయం లేని బ్యాటర్. 2027 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మతో కలిసి వైభవ్‌ను ఓపెనర్‌గా పంపాలి. నంబర్-1 బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను నంబర్-4లో ఆడిస్తే భారత మిడిల్ ఆర్డర్ మరింత బలంగా తయారవుతుంది'' అని అభిప్రాయపడ్డారు. క్రీడా ప్రపంచంలో ప్రతిభకు వయసుతో పనిలేదని వైభవ్ సూర్యవంశీ నిరూపించాడు.


# హుషార్ పిట్టలు' చిత్రం నుంచి 'టోంగా..టోంగా' పాట విడుదల

అన్ను, వాసవి గణేషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు విడుదల చేస్తున్నాయి. ఆగస్టు 15న ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టీజర్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా తాజా ఈ చిత్రం నుంచి టోంగా టోంగా అనే ఓ హుషారు గీతాన్ని బుధవారం విడుదల చేశారు. చరణ్ అర్జున్ సంగీత దర్శకత్వంలో ఎస్.ఎస్.చిరంజన్ సాహిత్యంతో, మెయిన్ కొరియోగ్రఫీతో ఈ పాట తెరకెక్కింది. ఈ సందర్భంగా బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ '' ఈ సినిమా చూసి నేను ఎంతో ఇంప్రెస్ అయ్యాను. ఈ సినిమా చూసిన అందరూ పాజిటివ్ స్పందించారు. ఈ సినిమాను ఆగస్టు 15న విడుదల చేయడం లక్కీగా అనుకుంటున్నాను. ఓ చిన్న సినిమాకు ఇంత మంచి డేట్ దొరకడం చాలా అరుదు. ఈ సినిమా ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది. సినిమా తప్పకుండా హిట్ అవుతుందనే కాన్ఫిడెన్స్ ఉంది. చిన్ని చరణ్ సంగీతం ఈ సినిమాకు ఎంతో ప్లస్ అవుతుంది. ఈ రోజు విడుదల చేసిన మంగ్లీ పాట కూడా అందరికి నచ్చుతుంది. ఇక నా తదుపరి సినిమా ప్రేమ ఇష్క్ కాదల్-2 చిత్రానికి చిన్ని అర్జున్ ఎంతో అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నాడు. ఈ చిత్ర దర్శకుడు బిక్షు త్వరలో తెలుగు సినిమాలో కొంత ట్రెండ్ సృష్టించబోతున్నాడు. ఆయనకొక మార్క్ ఏర్పడుతుంది. ఈ సినిమా నిర్మాత వెంకట్ఎంతో పాషనేటెడ్. ఎక్కడా రాజీపడని నిర్మాత. ఓ హిట్ సినిమా తీసి మా దగ్గరికొచ్చాడు. ఈ సినిమా తప్పకుండా ఆడియన్స్ ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉంది' అన్నారు.చరణ్ అర్జున్ మట్లాడుతూ "తొలిసారిగా నేను మ్యూజిక్ అందించిన




చిత్రంలో ఓ సాంగ్‌కు ఈవెంట్ పెట్టడం సంతోషంగా ఉంది. ఈ పాటను ఎంతో సందడిగా, హుషారుగా చేశాం. ఈ సినిమాలో అన్ని తరహా పాటలు ఉంటాయి. ఈ చిత్ర దర్శకుడు ఎంతో రూటెడ్.. ఈ సినిమా టీజర్ విడుదలైన తరువాత ఎంతో హాట్‌టాపిక్‌గా మారింది. ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎదరుచూస్తున్నారు. ఆగస్టు 15న నాకు స్పెషల్ డే. ఆ రోజు ఈ సినిమా విడుదల కావడం నాకు ఎంతో ఎమోషన్‌గా ఉంది. తెలుగు సినిమా చరిత్రలో బిక్షు ఓ రూటెడ్ డైరెక్టర్‌గా ఎదుగుతాడు. ఈ సినిమాకు పనిచేస్తున్నప్పుడు నాకు ఓ సూపర్‌హిట్ సినిమాకు పనిచేస్తున్న వైబ్ కలిగింది. ప్రేక్షకులకు కూడా అదే ఫీల్ కలుగుతుందని నమ్ముతున్నాను' అన్నారు.నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ '' టీజర్ విడుదలైనప్పుడు వైరల్ అయ్యింది. కొంత మంది తెలియక బ్యాడ్ కామెంట్లు పెట్టారు. కానీ సినిమా విడుదల తరువాత ఆ సినిమాలో ఉన్న అసలు కథ అందరికి తెలుస్తుంది.

# ఫౌజీ' పాన్ ఇండియా మూవీ డిసెంబర్ 3న రిలీజ్




రెబెల్ స్టార్ ప్రభాస్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ఫౌజీ'తో వెండితెరపై సందడి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ భారీ పీరియడ్ యాక్షన్ చిత్రం 2026 డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుందని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. హను రాఘవపుడి దర్శకత్వంలో, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో, టి–సిరీస్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, భూషణ్ కుమార్ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే అద్భుతమైన టైటిల్ పోస్టర్‌తో అంచనాలు పెంచింది. రిలీజ్ డేట్ తో పాటు విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పోస్టర్‌లో 'ఫౌజీ' ప్రపంచాన్ని, సినిమా భారీ స్థాయిని అద్భుతంగా ఆవిష్కరించారు. ప్రభాస్ ఇప్పటివరకు ఎప్పుడూ కనిపించని రగ్డ్, ఎమోషనల్ అవతార్‌లో కనివిన్తా ఆకట్టుకుంటున్నారు.యుద్ధంలో తీవ్రంగా గాయపడిన ఓ యోధుడిలా, రక్తంతో తడిసిన దుస్తులు, శరీరమంతా గాయాలతో, చుట్టూ నేలకూలిన సైనికుల మధ్య తుపాకీని పట్టుకుని నిశ్శబ్దంగా కూర్చున్న ప్రభాస్ లుక్ అదిరిపోయింది. ఆయన లుక్ ఓ యోధుడి త్యాగం, బాధ, ధైర్యం, పట్టుదలను ప్రజెంట్ చేస్తోంది. పొడవాటి జుట్టు, గడ్డం, యుద్ధం వల్ల అలసిపోయిన శరీరం, రక్తపు మరకలతో ఉన్న తెల్లటి ధోతీలో ప్రభాస్ చేసిన మేకోవర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది. తన హావభావాలతోనే బాధ, ధైర్యం, సంకల్పం, ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తపరిచే విధంగా పోస్టర్ రూపొందించారు.పోస్టర్‌లో కనిపిస్తున్న యుద్ధభూమి కూడా కథలోని ఇంటెన్సిటీ తెలియజేస్తోంది. పొగతో నిండిన వాతావరణం, చుట్టూ పడిపోయిన సైనికుల మృతదేహాలు యుద్ధం ఎంత భయంకరంగా సాగిందో సూచిస్తున్నాయి. భారీ స్థాయిలో రూపొందించిన యాక్షన్‌తో పాటు, అంతే బలమైనభావోద్వేగాలుకూడా సినిమాలో ఉండబోతున్నాయని ఈ పోస్టర్ స్పష్టం చేస్తోంది.ముఖ్యంగా ఈ పోస్టర్ సినిమాలోని అత్యంత భారీ యాక్షన్ ఎపిసోడ్‌లలో ఒకదానికి సంబంధించినది. థియేటర్లలో ఈ సీక్వెన్స్ ప్రేక్షకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. 'ఫౌజీ' కేవలం యుద్ధ నేపథ్య చిత్రమే కాకుండా, భావోద్వేగాలతో కూడిన గొప్ప సినీ అనుభూతిని అందించే చిత్రంగా రూపొందుతున్నట్లు పోస్టర్ తెలియజేస్తోంది.రిలీజ్ డేట్ ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఒక పోస్టర్‌తోనే ఇంత ఆసక్తి రేకెత్తించిన ఈ చిత్రం, థియేటర్లలో అద్భుతమైన అనుభూతిని అందించబోతుంది. భారీ యాక్షన్, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలు, అద్భుతమైన విజువల్స్, అత్యున్నత సాంకేతిక విలువలతో 'ఫౌజీ' 2026లో అత్యంత ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రాల్లో ఒకటిగా నిలవనుంది.

ఈ చిత్రంలో ప్రభాస్ సరసన ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద,




ఢిల్లీలో జంతర్ మంతర్ ధర్నాలో మాట్లాడుతున్న బండివిజయ్‌కుమార్,










ఢిల్లీలో నాగర్‌కర్నూల్ ఎం.పి. డాక్టర్ మల్లు రవిని కలిసిన ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు

మామిడి సోమయ్య, బండివిజయ్‌కుమార్, పద్మనాభరావు, గోపాల్,మోయిజ్ తదితరులు




**Editor, Publisher & Owner, & Place of Publication**: V.YADAMMA H.No. C154, Parvathapuram Village, Ghanpur Mandal Wanaparthy Dist. Telangana - 509380, email : janasamayam@gmail.com, **Cell : 9381205266,8977022449**
**Printed at** : Mythri Art Printers, Shop No. 10, Dcc Bank Complex, Mahabubanagar, Telangana-5090001
**Office:** H.No. 4-42-332, Chennareddy Nagar, Asbestos Colony, Hyderabad (TG) 500037 www.janasamayam.com